Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4

సంచిక : 56

శనివారం

ఆగస్టు,5,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## రాహుల్‌కు సుప్రీంలో ఊరట

## మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు: మాజీమంత్రి షబ్బీర్

కామారెడ్డి, : రాహుల్ గాంధీకి సుప్రీంలో ఊరట దక్కడం పట్ల కాంగ్రెస్ నేత మాజీమంత్రి షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పు మోడీకి చెంపపెట్టన్నారు. వెంటనే స్పీకర్ రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం తగదన్నారు. ఓ వైపు అన్నమో రామచంద్రా అంటూ జనాలు రో డ్డు పడితే పట్టింపు లేదు. ఉద్యో గాలు లేక యువత ఆశగా చూస్తోంది. అయినా లెక్కలేదు. ఆ లెక్కలు ఏ విధంగా వాస్తవాన్ని కప్పిపుచ్చుతున్నాయో ఎండగ డుతూ ప్రతిపక్ష పార్టీలు విమర్శల కు దిగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు.



## స్టేబుల్ గవర్నమెంట్..
## ఏబుల్ లీడర్‌షిప్ వల్లే
# ఐటీలో పురోగతి
### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు భారీగా పెరుగుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఐటీ ఎగుమతులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీ ఆర్ వివరంగా సమాధానం ఇచ్చారు. తెలంగాణలో మతాల పంచాయతీ లేదు, కులాల మధ్య కొట్లాట లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. దక్షత కలిగిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఉండటం వల్లే అభి వృద్ధిలో దూసుకుపోతున్నాం. దేశంలో ఉన్న ఐటీ పురోగతితో పోలిస్తే.. మన ఐటీ పురోగతి నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. స్టేబుల్ గవర్నమెంట్.. ఏబుల్ లీడర్‌షిప్ వల్లే ఇదంతా సాధ్యం అయిందని విజ్ఞప్తి చేస్తున్నాను. గురుగ్రామ్‌లో ఐటీ పరిశ్రమను నాశనం చేస్తున్నారు. మణిపూర్‌లో తెగల మధ్య కొట్లాట పెట్టారు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో 1987లో మొట్టమొదట ఐటీ టవర్ వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు.. 27 సంవత్సరాల్లో ఐటీ రంగాల్లో రూ. 56 వేల కోట్లు ఐటీ ఎగుమతులు మాత్రమే. కానీ గతేడాది తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగంలో రూ. 57,707 ఐటీ ఎగుమ తులు సాధించింది.

ఇది సమర్థత గల ప్రభుత్వంతోనే సాధ్యమవు తుంది. 2022 -23లో ఐటీ ఎగుమతులు 31.4 శాతం పెరిగాయి. ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి. కొత్త రాష్ట్రం వచ్చాక 6 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయి. ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమలను విస్తరిస్తోంది.

# సుప్రీంలో రాహుల్‌కు ఊరట..



న్యూఢిల్లీ, : 'మోదీ ఇంటిపేరు' పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం నిలిపేసింది. దీంతో ఆయన లోక్ సభ సభ్యత్వం పునరుద్ధరణ జరిగే అవకాశం ఉంది. 2019లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్‌కు చెందిన పూర్ణేశ్ మోదీ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్ దోషి అని తీర్పు చెప్తూ, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని రాహుల్ గాంధీ 2019 లో కర్ణాటకలో జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. దీనిపై పూర్ణేశ్ మోదీ గుజరాత్‌లోని సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. కోర్టు గాంధీని దోషిగా తీర్పు చెప్తూ, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. గుజరాత్ హైకోర్టులో కూడా ఆయనకు ఉపశమనం లభించలేదు. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు శుక్రవారం ఆయనకు తాత్కాలికంగా ఉపశమనం కల్పించి ంది. ఆయనను దోషిగా ప్రకటిస్తూ ఇ చ్చిన తీర్పును తాత్కాలికంగా నిలిపేసింది. దీంతో పరువు నష్టం దావా కేసులో ఎట్టకేలకు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. సుప్రీంకోర్టు తీర్పుతోనే రాహుల్ రాజకీయ భవితవ్యం ఆధారపడి ఉ ందన్న వాదనల నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌కి ఉపశమనం కలిగించింది. కోర్టులో రాహుల్ తరపున వాదించిన అభిషేక్ మను సింఘ్వీ కొత్త వాదన తెరపైకి తీసుకొచ్చారు. రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా వేసిన పూర్ణేష్ మోదీ ఇంటి పేరు 'మోదీ' కాదని, అది భూటాల అని వివరించారు. అలాంట ప్పుడు ఇది పరువు నష్టం కిందకు ఎలా వస్తుందని వాదించారు. దేశంలో మోదీ ఇంటి పేరుతో 13 కోట్ల మంది ఉన్నారని, కానీ కేవలం బీజేపీకి చెందిన వాళ్లు మాత్రమే దీనిపై అనవసరంగా రియాక్ట్ అవుతున్నారని అన్నారు. ఈ కేసులో కావాలనే రాహుల్ గాంధీకి గరిష్ఠ శిక్ష వేశారని ఆరోపించారు. ఈ కారణంగా ఆయన 8 ఏళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, ఇదంతా కుట్ర అని వాదించారు సింఘ్వీ. ఈ కేసు కారణంగా రాహుల్ పార్లమెంట్ సమావేశాలకు హాజరు కాలేకపోతున్నారని వివరించారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు...రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధించింది. రాహుల్‌కి రెండేళ్ల జైలు శిక్ష విధించడానికి సరైన కారణమేదీ ట్రయల్ కోర్టు చూపించలేదని జస్టిస్ పీకే మిశ్రా ఈ సందర్భంగా ప్రస్తావించారు.




## ప్రతిపక్షాలపై మీనాక్షి లేఖి
# ఆగ్రహం

న్యూఢిల్లీ, : కేంద్రమంత్రి మీనాక్షి లేఖి పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీని సైలెంట్‌గా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు. "మీరు సైలెంట్‌గా ఉండండి. మీ ఇంటికి ఈడీ ఏమీ రాదు" అని సెటైర్లు వేశారు. ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రతిపక్ష ఎంపీలను బెదిరిస్తున్నా రంటూ విపక్షాలు పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. ఢిల్లీ సర్వీస్ బిల్‌పై చర్చిస్తున్న సమయంలో ఓ ప్రతిపక్ష ఎంపీ మీనాక్షి లేఖి ప్రసంగానికి అడ్డు తగిలారు. వెంటనే ఆమె "ఆగండి. ఆగండి. శాంతంగా ఉండండి. లేకపోతే మీ ఇంటికి ఈడీ వస్తుంది జాగ్రత్త" అని అన్నారు. దీనిపై విపక్షాలు భగ్గు మంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగం చేస్తోందన డానికి ఇదే ఉదాహరణ అని విమర్శిస్తు న్నాయి. ఎన్‌సీపీ ప్రతినిధి క్లైడ్ క్రాస్టో మీనాక్షి లేఖిపై విమర్శలు చేస్తూ ట్వీట్ చేశారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ కూడా ఇదే స్థాయిలో విరుచుకు ప డింది. వార్నింగ్ ఇస్తున్నారా..? అంటూ ట్వీట్ చేసింది. ఇక తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి సాకేత్ గోఖలే ట్విటర్‌లో అస హనం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు షాకింగ్‌గా ఉన్నాయని అన్నారు. "కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి పార్లమెంట్‌లోనే ప్రతిపక్ష ఎంపీలను బెదిరించిన తీరు షాకింగ్‌గా ఉంది. సైలెంట్‌గా ఉండండి లేదంటే ఈడీ వస్తు ందని హెచ్చరిస్తున్నా రా..? ఇంత బ హిరంగంగా కేంద్రమం త్రులు వార్నింగ్ ఇస్తున్నారు. అంటే పార్లమెంట్‌లో మాట్లాడినందుకే ఇలా బెదిరిస్తారా.." బీఆర్ఎస్ ఎంపీ ఏనుగు భరత్ రెడ్డి కూడా మీనాక్షి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. బీజేపీ మంత్రు లు ఇలా పార్లమెంట్‌లోనే ప్రతిపక్షాలకు వార్నింగ్ ఇవ్వడం సిగ్గుచేటు అని మండి పడ్డారు. ప్రసంగించే సమయంలో ఆప్‌పైనా విమ ర్శలు చేశారు మీనాక్షి లేఖి. ఢిల్లీలోని పాలనా వ్యవహారాలపై కేంద్రానికే సగం అధికారం ఉంటుం దని స్పష్టం చేశారు. అరవింద్ కేజ్రీవాల్ కి పావు వంతు అధికారాలు మాత్రమే ఉ ంటాయని, అందుకే ఆయన పావువం తు సీఎం అని సెటైర్లు వేశారు. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్‌పై ఇప్పటికే పార్లమెంట్‌లో వాగ్వాదం జరుగుతోంది.




## 8 ఏండ్లలో 731 గురుకులాలు
# స్థాపించాం..
### నిర్వహణకు రూ. 13,528 కోట్లు ఖర్చు : మంత్రి కొప్పుల

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గత 8 ఏండ్లలో 731 గురుకుల పాఠశాలలు, కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గురుకులాల నిర్వహణకు రూ. 13,528 కోట్ల 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా గురుకుల పాఠశాలల నిర్వహణపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈశ్వర్ సమాధానం ఇచ్చారు.గురుకుల విద్యాసంస్థలు సాధించినటువంటి విజయాలు దేశానికి గర్వకారణంగా నిలిచాయనడంలో సందేహం లేదు అని ఈశ్వర్ పేర్కొన్నారు. ఏ ప్రాంతమైతే విద్యావ్యవస్థలో ఉన్నతంగా ముందుకెళ్తుందో.. ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని సీఎం కేసీఆర్ నమ్మారు. ఈ క్రమంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గురుకులాలు స్థాపించారు. విద్యకు దూరంగా ఉన్న వీరందరికి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. రాష్ట్రంలో గురుకులాలకు ప్రాధాన్యత పెరిగింది. 1971లో నల్లగొండ జిల్లాలోని సర్వేల్‌లో గురుకుల పాఠశాలను స్థాపించారు. ఆ గురుకులంలో చదువుకున్న వారు ఉన్నత స్థానాలకు ఎదిగారు. గత ప్రభుత్వాలు గురుకులాలు స్థాపించినప్పటికీ, వాటిని అభివృద్ధి చేయలేదు. పట్టించుకోలేదు. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గురుకులాలకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. 731 గురుకులాలను ప్రారంభించి, సకల సౌకర్యాలు కల్పించారు. పాతవి, కొత్తవి కలిపితే 1022 గురుకుల పాఠశాలలు అద్భుతంగా నిర్వహిస్తున్నాం. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గురుకులాలను ప్రతి సంవత్సరం అప్‌గ్రేడ్ చేస్తున్నాం. డిగ్రీ స్థాయిలో గురుకులాలను స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రత్యేక కోర్సులను డిగ్రీ కాలేజీల ద్వారా అందిస్తున్నాం.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గురుకుల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని తెలిపారు. గురుకు లాల్లో చదివిన విద్యార్థులుఉన్నత ఉద్యోగాలు సాధించి, మంచి జీవితాన్ని గడుపుతున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు.

## మనీష్ సిసోడియాకు చుక్కెదురు
### బెయిల్ పిటిషన్‌ను వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ, : అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీశ్ సిసో డియాకు సుప్రీంకోర్టులో శుక్రవారం నిరాశ మిగిలింది. ఢిల్లీ ఎక్సయిజ్ పాల సీ కేసులో ఆయన అక్రమాలకు పాల్ప డ్డారని సీబీఐ, ఈడీ ఆరోపించిన సంగ తి తెలిసిందే. ఈ కేసుల్లో అరెస్టయి, ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న సిసోడియా తన సతీమణి అనారోగ్యం తో బాధపడుతున్నారని, తనకు బెయిలు మంజూరు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు.




### - కాంగ్రెస్ విమర్శలతో ఒరిగేదేమీ లేదు
### - అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ కార్యాచరణ
### -అభివృద్ధి శాఖ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



## అభివృద్ధిని చూసే
# బీఆర్ఎస్‌లో చేరికలు

గజ్వేల్, :రాష్ట్రంలో జరుగుతున్న అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షి తులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛం దంగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారని అటవీ అభివృద్ధి శాఖ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉ ంటుందన్నారు. టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉ ంది. కాంగ్రె స్ నేతలు తమ ఉనికి కోసం నేరెళ్ల అంశాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. దళితులను అడ్డం పెట్టు కుని కాంగ్రెస్ రాజకీయాలు చేస్తుందని నిప్పులు చెరిగారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలలను సాకారం చేసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని బంగారుమయం చేసే దిశగా ముందుకు పోతుంటే కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించడమే పనిగా పెట్టుకుందన్నారు. దళితుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్ర మాలు చేపట్టారని గుర్తు చేశారు. అధి కారంలో ఉన్న కాలంలో దళితులు, బీసీలు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరే కంగా పనిచేసి ఇప్పుడు వారిపై మొస లి కన్నీరు కారుస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ తన ఉనికిని చాటు కునేందుకు దళితులపై కపట ప్రేమ చూపిస్తోందని ఎంపి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో ఓటు బ్యాంకు పడిపోతుందనే భయ ంతో రాద్ధాంతం సృష్టించి లబ్దికోసం ప్రయత్నిస్తుందన్నారు. దళితులు, బడుగు, బలహీనవర్గాలు, ముస్లీం, మై నార్టీల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అహ ర్నిశలు పనిచేస్తుంటే అడ్రస్ లే కుండా పోతామనే బెంగతో విమర్శలు చేస్తున్నా రని అన్నారు. ప్రజల అభిమానం ఉన్నంత వరకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి మంత్రులు, ఎమ్మెల్యేలపై బురదజల్లడం ద్వారా వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు దక్కించుకునే యత్నంలో టీ–పీసీసీ పనిచేస్తోందని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ నాయకులు రాక్షసుల అవతారం ఎత్తి అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ తప్పుడు ప్రచారంతో బురదజల్లుతున్నారని వంటేరు మండిపడ్డారు.

## తెలంగాణ ఆర్టీసీ విలీనం బిల్లుకు
# ఆమోదం తెలపని గవర్నర్!

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని తెలంగాణ కేబినెట్ నిర్ణయం

ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో పాస్ చేసేందుకు బిల్లుకు రూపకల్పన

గవర్నర్ ఆమోదం కోసం పంపిన ప్రభుత్వం

### ఇప్పటిదాకా తన అభిప్రాయం చెప్పని తమిళిసై!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)ని ప్రభుత్వ ంలో విలీనం చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగు ణంగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, పాస్ చేయించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బిల్లును రూపొందించింది. ఆర్థిక పరమైన బిల్లు కావడంతో గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపింది. ఇంకా తన అభి ప్రాయం చెప్పలేదు. రెండు రోజులుగా ఆమె నుంచి ఎలాంటి స్పందన లేదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ రెండో అసెంబ్లీకి ఇదే చివరి సెషన్. శుక్ర, శనివారాల్లో మాత్రమే అసెంబ్లీ కొనసాగనుంది.

## జనగామలో కంటి కలక పాటలతో అవగాహన



జనగామ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా కళాకారుల బృందం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర సీజనల్ వ్యాధి కంటి కలక రాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త పై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, సోమన్న, శంకర్, శ్రీనివాస్, కేకే రాజు, చందు, పద్మ, మమత, చామంతి, రంజాన్ బి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం



కోరుట్ల రూరల్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఇటుక బట్టీల వద్ద డీ 40 కేనాలులో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు స్థానికులు తెలిపారు. మృతునికి 32 నుండి 37 ఏళ్ళ వయస్సు వరకు ఉంటుందని తెలిపారు. కోరుట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు తెలియవలిసి ఉన్నది



ఎంబిబిఎస్ ఆధ్వర్యంలో రామంతాపూర్ లోని సాయిబాబా మందిరంలో చిరంజీవి రేపాక మౌక్తికి చదువు నిమిత్తము 37 వేల రూపాయలు సంస్థ సభ్యుల ద్వారా, వచ్చిన ద్రవ్యము మరియు సంస్థలో సభ్యత్వం స్వీకరించిన శ్రీమాన్ సాంబరాజు నరసింహారావు ద్వారా 32,500 మరియు ఎఱ్ఱ కృష్ణమూర్తి శర్మ ద్వారా వచ్చిన ద్రవ్యమును సమర్పించడం జరిగినది ఆర్థికముగా సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు ధన్యవాదములు.



జనగామ అయ్యప్ప దేవాలయ అయ్యగారు పురోహిత రత్న, జోతిష్య రత్న అవార్డు అందుకున్న జనగామ అయ్యప్ప టెంపుల్ పూజారి హరిప్రసాద్ చార్యులను శుక్రవారం ఘనంగా సన్మానం. పాల్గొన్న కళ్లెం అంజి, గుగ్గిల్ల శ్రీధర్, సల్ల మహేశ్, శ్రీకాంత్.

## బ్రాహ్మణ పరిషత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలిసంకేపల్లి సుమలత శర్మ



అంబర్ పేట ఆగస్టు 04 (ప్రజామంటలు)

హైదరాబాద్ అంబర్ పేట రాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కోటి గాజుల పూజ మహోత్సవము, కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ సభ్యురాలు సంకె పెల్లి. సుమలత కార్యక్రమంలో మహిళలతో సామూహికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ బంధువులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ సంక్షేమ పరిషత్ కు బెస్ట్ స్కీమ్ మరియు విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకునేవారు ఆన్లైన్ చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా ఇచ్చే సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సంకేపెల్లి సుధాకర్ శర్మ, సిరిసిల్ల. రామశర్మ, మధు గౌతమ్ శర్మ, చంద్రశేఖర్ శర్మ, శ్రీదేవి శైలజ, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సరస్వతి హవనం, గాజుల పూజ,సామూహిక కుంకుమార్చన మహోత్సవం




అంబర్ పేట ఆగస్ట్ 04 (ప్రజామంటలు)



అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాదులోని అంబర్ పేట్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో కోటి గాజుల పూజ మహోత్సవం శుక్రవారం ఉదయము గణపతి పూజ, గోపూజ,స్థాపిత దేవత పూజ, మంటపారాధన, విద్యా మేధావివృద్ధికై సరస్వతి హవనం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం మాతలచే సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. శ్రీమతి అనంతలక్ష్మి చే లలితా సహస్రనామ పారాయణంనిర్వహించారు. పలువురు రాష్ట్ర వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు .అనంతరం సాయంత్రం ప్రదోష పూజ నిర్వహించారు .అమ్మవారి నామస్మరణతో వేదిక ప్రాంతమంతా మారుమోగింది .భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా వైదిక కార్యక్రమాలు పార్నంది చంద్రశేఖర్ శర్మ, సిరిసిల్ల రాంప్రసాద్ శర్మ, మధు గౌతమ్ శర్మ, మోతే సాయి శర్మ, కొరిడే గణేష్ శర్మ, కశుజ్జుల చంద్రశేఖర్, జన్మంచి సుధీర్ శర్మ లు నిర్వహించగా వాసవి క్లబ్, వనిత సభ్యులు, ఇరుకుల్ల నాగభూషణం పద్మజా దంపతులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పై బిజెపి కుట్రపూరిత కేసు సుప్రీంకోర్టు స్టే పట్ల హర్షం

### - మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ ఆగస్టు 04 (ప్రజామంటలు)

రాహుల్ గాంధీ పై బిజెపి నేతలు కుట్రపూరితంగా వేసిన కేసులో సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పట్ల పిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. హర్షం వ్యక్తం చేస్తూ జనగామలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా చేపట్టిన ఉన్ జూడో యాత్ర వల్ల ప్రజలలో వచ్చిన స్పందన చూసి ఓర్వలేక బిజెపి నాయకులు రాహుల్ గాంధీని ఏ విధంగానైనా అడ్డుకుని పార్లమెంటుకు రాకుండా చేయాలని పన్నిన కుట్రలో న్యాయమే గెలిచిందన్నారు. న్యాయస్థానాల పట్ల పూర్తిగా నమ్మకం ఉన్నదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్రజా స్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. దేశంలో శాంతి భద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మణిపూర్ అల్లరి నిదర్శనమని, దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మణిపూర్ లో సభ్య సమాజం తలదించుకునేలా సంఘటనలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, దేశ ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని రాష్ట్రంలో బిఆర్ఎస్ ను బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని పిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ ఉద్యోగ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### - నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

### - సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

జనగామ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల మెడికల్ అండ్ హెల్త్ డిపార్మెంట్లో కాంట్రాక్టింగ్ ఔట్ సోర్సింగ్ లలో పనిచేస్తున్న ఫస్ట్, సెకండ్ ఏఎన్ఎం గా పనిచేస్తున్న వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈఅసెంబ్లీ సమావేశాలలో నిర్ణయం తీసుకోవాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం జనగామ పోలీసులు సిఐటియు సిపిఎం నాయకులను అలాగే గ్రామపంచాయతీ మెడికల్ అండ్ హెల్త్ లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి జనగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈసందర్భంగా బూడిద గోపి మాట్లాడుతూ గత నెల రోజులుగా రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు అన్ని చెత్తాచెదారం మురికి నీటితో నిండి పోయాయని క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికుల సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంతో పరిశీలించి తక్షణ పరిష్కరించాల్సింది పోయి సమస్యలు మరింత జఠిలం కావడానికి కారణం అవుతుందని దుయ్యబట్టారు. పంచాయతీ కార్మికులు చేసే సేవలు కన్నతల్లి లాంటివని అలాంటి వారి పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా చేస్తున్న పోలియో చుక్కలు కంటి వెలుగు జ్వరం సర్వేలు అనేక ఆరోగ్య కార్యక్రమాలు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం సరైన కాదు అలాగే రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చినట్టుగా వీరికి కూడా




అన్ని సౌకర్యాలు వర్తింపజేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న మరొక ముఖ్యమైన కార్యక్రమం మిషన్ భగీరథ దేవాదుల నీటి పారుదల ప్రోగ్రామ్స్ ను పంప్ హౌస్ లో ఉండే పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని తక్షణం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజయేందర్, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ మల్లాచారి, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ నాయకులు స్వప్న, అనిత, రాజకుమారి, బి అనిత, కే స్వరూప, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులు కొత్తపెల్లి రవి, గంట శ్రీనివాస్, కురుసం బాబు, మాలోత్ శంకర్, పోలేపాక బాబు, ప్రవీణ్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. అనంతరం జనగామ పోలీస్ సిఐ ఎల్ల బోయిన శ్రీనివాస్ యాదవ్ ఎస్ఐ సృజన్ కుమార్ అరెస్ట్ అయిన వారిని సొంత పూచికత్తుపైన విడుదల చేశారు.

## తల్లి పాలు శక్తి వంతమైనవి



కోరుట్ల టౌన్ ఆగష్టు 04 (ప్రజామంటలు)

ఈరోజు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల శాసనసభ్యులు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని మూడవ వార్డు సంజీవయ్య నగర్ లో మోర్తాడ్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సమావేశం నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమము సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత మురుపాలు బిడ్డకు పట్టించుట గురించి తల్లులకు వివరించడం జరిగినది కాన్పు అయిన వెంటనే తల్లి ఇచ్చే పాలలో వ్యాధి నిరో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉ ంటుందని అలాగే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించడం జరిగింది తెలంగాణ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పుట్టబోయే బిడ్డలు గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలని అదేవిధంగా తల్లులు కూడా ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వము అన్ని విధాల పౌష్టిక ఆహారాలను అంగన్వాడీల ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నది పుట్టిన పిల్లల ఆరోగ్యంతో పాటు వారికి మంచి అలవాట్లను అదేవిధంగా మంచి విద్యను నేర్పడానికి అంగన్వాడీ టీచర్ల ప్రాముఖ్యత చాలా ఉంటుందని వారికి తెలియజేయడం జరిగింది కావున ప్రతి ఒక్కరు కూడా అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే పౌష్టికరమైన ఆహారాన్ని వినియోగించుకొని పిల్లలు గర్భిణీలు మరియు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని అలాగే పిల్లల పట్ల గర్భిణీల పట్ల మరియు తల్లుల పట్ల పూర్తి నిబద్ధతతో పౌష్టికరమైన ఆహారాన్ని పంపిణీ చేస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కే. ప్రేమలత ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆర్పి పుష్ప, అంగన్వాడీ టీచర్స్ సిహెచ్. మాధవి, టి. శోభారాణి, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని సమర్థవంతంగా నడిపిద్దాం పై అవగాహన సదస్సు




జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో బ్రహ్మకుమారి సంస్థ వారు కుటుంబాన్ని సమర్థవంతంగా చేద్దాం అనే అంశంపై బ్రహ్మకుమారి ఉమెన్ వింగ్స్ ఆర్ఈ ఆర్ఎఫ్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవంతమైన మహిళలు కథనాలు స్ఫూర్తిదాయక ఉదాహరణాలు వివిధ విలువ ఆధారిత కార్యకలాపాలు మరియు ధ్యానం ద్వారా సభలో వచ్చిన సభ్యులుకి వారు వివరించారు. ఈ సమావేశం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక జాగృతి కలగజేయాలి చేయడం గురించి మహిళలు మరియు కుటుంబ వ్యవస్థకు బ్రహ్మ సంస్థ దేశవ్యాపంగా చేస్తున్న ప్రయత్నాలు, బ్రహ్మకుమారి సమస్త వర్గాలో సభ్యత్వం కలిగి ఉంది. సమాజంలో అన్ని వర్గాల వారిలో ఆత్మ జాగృతిని కలిగిస్తుందని, కుటుంబాలను బలోపేతం చేసేందుకు తమ పాత్రను గుర్తించడానికి సమాజంలో వివిధ రంగాలలో వారికి కొత్త మార్గాన్ని అనుసరించడం గురించి బ్రహ్మకుమారి శ్రీలత వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సంస్థ, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ మెప్మా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల జిల్లా ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అశ్విని డి ఎం సి గౌతమి, హేమ శ్రీ, (జిల్లా మహిళా సాధికారత కేంద్రం) సునీత, మెప్మా డీఎంసీ, రజిత మెప్మా టీఎంసీ సఖి బృందం మనీలా, శారద, చైల్డ్ హెల్ప్ లైన్ టీం, అంగన్వాడీ టీచర్లు, ఎం ఈపిఎంఎ, ఆర్ పి లు, అంగన్వాడి ఆయాలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి లేఖ రాయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ లకు హైదరాబాద్ మినిస్టర్ క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేసిన కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్

## పౌష్టికాహారంతోనే పిల్లల ఆరోగ్యం మెరుగు



జనగామ ఆగస్టు 04 (ప్రజామంటలు)

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జనగామ మండలం వడ్లకొండ అంగన్ వాడి సెంటర్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి నన్నేమున్నాసా, డాక్టర్ నమ్రత పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే మెరుగైన ఆహారం కావాలన్నారు. అనంతరం తల్లిదండ్రులతో పిల్లల బాగోగులు చర్చించి పిల్లల్ని రెగ్యులర్ గా బడికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ లక్ష్మీ, శారద, లక్ష్మీ, ఏఎన్ఎంలు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న డిఎస్పీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు ఆత్మీయ వీడ్కోలు



జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా బదిలీ పై వెళుతున్న డి.ఎస్.పి. శ్రీనివాస్, జిల్లా నుండి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన రిజర్వు ఇన్స్పెక్టర్ నవీన ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ శాలువాతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు. కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయాన్ని సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బదిలీ పై వెళ్తన్న డిఎస్పి శ్రీనివాస్, ఆర్.ఐ. నవీన్ మాట్లాడుతూ.... జిల్లాలో నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు.

## తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరం సూపర్ వైజర్ కాసుల హేమలత



**కోరుట్ల ఆగస్టు 04 (ప్రజామంటలు)**
తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరం అని అంగన్ వాడి సూపర్ వైజర్ కాసుల హేమలత అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయిరాం పుర కాలనీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వల్ల శిశువుకు సరైన పోషకాహారం అందుతుందని, రోగనిరోధక వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు. గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం శ్రీమంతాలు, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆర్ పి పుష్ప, అంగన్ వాడి టీచర్లు సిహెచ్ మాధవి, టి. శోభారాణి, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దయతలచి మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని పులి రామ (శ్రీధర్) కౌన్సిలర్ వినతి పత్రం ఇచ్చారు.**

## 5వ రోజుకు చేరుకున్న భాగవత సప్తాహం



**జగిత్యాల ఆగస్టు 04 (ప్రజామంటలు)**
స్థానిక వాసవి గార్డెన్స్ కళ్యాణ మండపంలో జరుగుతున్న భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం ఐదవ రోజుకు చేరింది. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే నడుస్తున్న భాగవత సప్తాహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. కార్యక్రమ నిర్వాహకులు ఊ టురి అశోక్ బాబు, రమాదేవి దంపతులు తండోపతండాలుగా వస్తున్న భక్తులకు సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు .ఉదయం అల్పాహారం సాయంత్రం భోజనం రెండు పూటలా చక్కని ప్రసాదాలు అందిస్తున్నారు. గురూజీ గజేంద్రమోక్షం వామన చరిత్ర మత్స్య అవతారం, మత్స్య పురాణం, అంబరీష మహర్షి చరిత్ర ఘట్టాలను కళ్ళకు కట్టినట్టు చెప్పారు.శుక్రవారం శ్రీకృష్ణ జననం సందర్భంగా మహిళలు కోలాటాలు ఆడారు. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో నిర్వాహకులు సంతోషంగా ఉన్నారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత పాల్గొని తన మనోభావాన్ని వ్యక్తపరిచారు. ఈ జు కార్యక్రమంలో వాసవి గార్డెన్స్ హాలును సమకూర్చిన చెట్ల చంద్రశేఖర్, సుజాత , సామాజిక కార్యకర్త. తవు టురామచంద్రం, బొల్లం చంద్ర ప్రకాష్ ,రేవతి, వంశీకృష్ణ, స్పందన, రేణిగుంట ఉమాశంకర్, సృజన, రాచకొండ సుధాకర్, సత్యవతి, ఆమెటి భూమయ్య, గౌరీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికి దళిత బంధును ఇవ్వాలని వినతిపత్రం గంగాడి కృష్ణా రెడ్డి



**హుజురాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
కేసి క్యాంప్ లో ఉన్న ఆర్డీవో కార్యాలయంలో అర్హులైన వారికి వెంటనే దళిత బందును అందివ్వాలని రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ నియోజకవర్గం లో బి రా స ప్రభుత్వం దళిత బంధు ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కొంతమందికి మాత్రమే దళిత బంధు పథకాన్ని అందజేసింది. మిగిలిన అర్హులందరికీ ఈ పథకాన్ని అమలు చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం - జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీధర్



**జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
ప్రొహిబిషనల్ ఎక్సైజ్ స్టేషన్ (ధరూర్ క్యాంప్) యందు మరియు కమిషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయం హైదరాబాదు నందు రేపటి నుండి మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబడునని ఎక్సైజ్ సూపరిండెంట్ పి. శ్రీధర్ పాత్రికేయులు సమావేశం ద్వారా శుక్రవారం పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం (ఏ4) 71 మద్యం దుకాణాలు: గౌడ కులస్తులకు 14, ఎస్సీలకు 08, జనరల్ క్యాటగిరి వారికి 49.జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జిల్లాలో మద్యం దుకాణాల డ్రా పద్ధతి ద్వారా కేటాయింపు విషయంపై ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి పి.శ్రీధర్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లాలో 71ఏ4 మద్యం దుకాణాలు నిర్వహణకు గాను జిల్లా గెజిట్ నెంబర్ 05 జారీ చేయడం జరిగిందని, మద్యం దుకాణాలకు కొరకు దరఖాస్తుదారులు 04.08.2023 నుండి 18.08.2023 సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ సెలవులు మినహా మిగతా రోజులలో దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన చెప్పారు. దరఖాస్తు రుసుము డిస్టిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ చలానా రూపంలో (2) లక్షలు చెల్లించాలని, దరఖాస్తుదారులు చెల్లించిన (02) లక్షలు తిరిగి చెల్లించడం జరగదని పేర్కొన్నారు. జగిత్యాలలో ఎస్సీ కేటగిరికి (03) మద్యం షాపులు, గౌడ కులస్తులకు (10) మద్యం షాపులు, జనరల్ కేటగిరిలో (19) షాపులు, మొత్తం (32) మద్యం షాపులు, కేటాయించడం జరిగిందని, అదే విధంగా ధర్మపురి పట్టణంలో (01) మద్యం దుకాణం కేటాయించగా, గౌడ కులస్తులకు (02) జనరల్ కేటగిరీలో (11) మద్యం దుకాణాలు, మొత్తం (14) దుకాణాలు, కేటాయించడం జరిగిందని, అదేవిధంగా మెట్ పల్లి ఎస్సీలకు (04) మద్యం దుకాణాలు కేటాయించగా, గౌడ కులస్తులకు (02) జనరల్ కేటగిరీలో (19) మద్యం దుకాణాలు, మొత్తం (25) దుకాణాలు కేటాయించబడ్డాయన్నారు. రిజర్వ్ చేయబడిన దుకాణాలు వివరములు గురించి ఆయన మాట్లాడుతూ%ొా%. జగిత్యాలలో ఎస్సీలకు షాప్ నెంబర్స్ (008) (022) మరియు (031) ఉ ండగా గౌడ కులస్తులకు-(003) (005) (007) (009) (010) (012) (015) (027) (030) %ఙ%( 032) రిజర్వ్ చేయబడ్డాయని, ధర్మపురి పట్టణంలో ఎస్సీలకు షాప్ నెంబర్ (45) గౌడ కులస్తులకు (035), (040) మద్యం దుకాణాలు రిజర్వ్ చేయగా అలాగే మెట్ పల్లి ఎస్సీలకు- రిజర్వ్ చేయబడిన దుకాణాల గురించి వివరిస్తూ(048)(050) (053) మరియు (066) గౌడ కులస్తులకు (054) మరియు (062) ఉన్నాయన్నారు. డ్రా పద్ధతి గురించి జగిత్యాల గెజిట్ సంఖ్య నెంబర్ కౌంటర్ నెంబర్ (01) లో 01 టు 16 వివరాలు ఉంచగా కౌంటర్ నెంబర్ (2 )లో 17 టు 32 లో ఉంటాయన్నారు. ధర్మపురి పట్టణం కు సంబంధించి 33 టు 46 కౌంటర్ నెంబర్ (3) లో ఉంటాయని, మెట్ పల్లి కి సంబంధించి 47 టు 71 కౌంటర్ నెంబర్ (04) లో వివరాలు ఉంటాయన్నారు. లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు పై ఆయన వివరిస్తూ ఈనెల.21.08.2023 రోజున జగిత్యాల జిల్లా విరూపాక్షి గార్డెన్స్ కరీంనగర్ రోడ్డు జగిత్యాల యందు ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఏ4 (71) మద్యం దుకాణాలకు డ్రా పద్ధతి ద్వారా కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ సెలవు దినములు ఈనెల 06, 13, 15 ఈ మూడు రోజులు మినహా 04-08-2023 నుండి 18-08-2023 వరకు దరఖాస్తులు పైన తెలిపిన కౌంటర్ వారీగా తీసుకోబడతాయని చెప్పారు.

# వరద బాధితులకోసం విరాళాల సేకరణ సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**జమ్మికుంట ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
రాష్ట్రంలో ఇటీవల వారం పది రోజులపాటు కురిసిన భారీ వర్షాల మూలంగా నష్టపోయిన బాధిత ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. వరద బాధితుల సహాయార్థం జమ్మికుంట పట్టణంలో సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.... భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అధిక వర్షాలు పడడం మూలంగా గ్రామాల్లో నీరు చేరి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నీటి ప్రవాహంతో కట్టుకున్న బట్టలు తప్ప ఇంకేం మిగల లేని నిస్సహాయ స్థితిలో కొన్ని గ్రామాల ప్రజలు మిగిలిపోయారని వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవడం కోసం విరాళాలు సేకరిస్తున్నట్లు స్పష్టం చేశారు. పశువులు, మోటార్ సైకిల్లు బియ్యం,పప్పులు, ఉ ప్పులు ఇంటి సామాగ్రి మొత్తం, ఎద్దులు నీటి పాలు అయ్యాయని వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో మాత్రమే నష్టపరిహారాలు వెంటనే ఇస్తుందని తాము అధికారం లేని రాష్ట్రాల్లో కన్నెత్తి చూడడం లేదని భారత దేశంలో తెలంగాణ కూడా అంతర్భాగమేనని ఇప్పటికైనా కేంద్రం గుర్తించి నష్టం అంచనాలు వేసి వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రతి కుటుంబానికి 20 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని నష్టపోయిన ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 500 కోట్లు ఏ మూలకు సరిపోవని అధికారుల లెక్కలే తేల్చుతున్నాయని వెంటనే 5000 కోట్లు నిధులు విడుదల చేసి బాధితులకు అన్ని రకాలుగా అండగా నిలవాలని అన్నారు. సహృదయంతో వరద బాధితులను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్ జోన్ కమిటీ సభ్యులు దండిగారి సతీష్, తిప్పర బోయిన శ్రీకాంత్ నాయకులు కన్నం సదానందం, దాసరి మొగిలి, రావుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై చేస్తున్న నిర్లక్ష్యాన్ని వీడి సత్వర పరిష్కారం చూపండి




**జనగామ ఆగస్టు 04 (ప్రజామంటలు)**
ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం కేంద్రంతో తాడోపేడో తేల్చుకునేందుకు లక్షలాది మందితో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజల్ని సమాయత్తం చేసేందుకు ఈనెల 6న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో మాదిగల విశ్వరూప సన్నాహక మహాసభను నిర్వహిస్తున్నామని, ఈ సభను విజయవంతం చేయాలని ఎంఎస్పి జనగామ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధం సంఘాల కార్యకర్తల సమావేశం ఈ విహెచ్ పి ఎస్ మండల కన్వీనర్ గడ్డం సోమరాజు అధ్యక్షత వహించగా, జిల్లా ఇంఛార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ఈపార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 06న స్టే ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోనీ కెఆర్ గార్డెన్స్ లో ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ సంఘాల నియోజకవర్గ సదస్సును నిర్వహిస్తున్నామని, ఈసభకు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని, నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల గ్రామాల్లో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని, లింగాల గణపురం మండలం నుండి అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ, మండల నాయకులు నర్సింగ రవి మాదిగ, లింగాల ఘనపూర్ గ్రామ అధ్యక్షులు గట్టగళ్ల బాబు మాదిగ, నాయకులు ప్యాట నరేశ్ మాదిగ, బర్రె కరుణాకర్ మాదిగ, రాగల్ల ఎల్లయ్య మాదిగ, బంధారపు కరుణాకర్ మాదిగ, రాగల్ల మధు మాదిగ, మేడ కరుణాకర్ మాదిగ, కల్యాణ్ మాదిగ, భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహిత్య సంస్థ జూమ్ మీటింగ్ లో రేణుకుంట్ల మురళి




**జనగామ ఆగస్టు 04 (ప్రజామంటలు)**
ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ సాహితీ సంస్థ ఓపెన్ థీమ్ పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె.కుమార్ ప్రసన్న,సభ్యులు రూపాలి సర్కారి గౌర్,మేరియా ఎల్విరా ఫెర్నాండెజ్ కొరియా,అరిందామ్ రాయ్,సునిత హుసేన్, సయ్యద్ పెరివాజ్ అహ్మద్, శ్వేత ఏ,దివ్య ఓంకారి,శిల్ప ఏ షా,నిర్మల మహేష్, జయశ్రీ ట్రావో, జెల్డా కాస్ట్రో, లక్ష్మణ్ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలలనుండి కెనడా, యుకే, యుఎస్ఏ, బ్రెజిల్, ఫిలిఫ్ఫిన్స్, సింగపూర్,ఇజ్రాయెల్, నెదర్లాండ్స్, నేపాల్, బంగ్లాదేశ్, జమైకా, ఇండియా దేశాల నుండి ముప్పై ఆరు మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని ప్రకృతి, ఋతువులు, పర్యావరణ పరిరక్షణ మొదలైన అంశాలపై రాసిన కవితలను ఆలపించారని తెలంగాణ నుంచి చురుకుగా పాల్గొంటున్నఫర్టైల్ బ్రేన్స్ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో ముల్య ఎల్వా,సరస్వతి పోస్వల్, డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్, గంగలక్ష్మి పట్నాయక్, సిల్వియా లే కెంగ్ అంగ్, అలెగ్జాంద్ర పెసరోపోలో,మీనా చౌహాన్, గార్గి షాహ, గార్గి మిశ్రా, డోమినిక్ విన్డ్రామ్, టిల్ కుమారి శర్మ, షరన్ స్ఫూర్తి, మనిటిట హుచిన్ సన్, మీరా భన్సాలి, తస్నీమ్ హుస్సేన్, ఐజాక్ కోహెన్, శ్యాం ప్రసాద్ పట్నాయక్, జయశ్రీ రే, రేణుకుంట్ల మురళి, అంగేలా లాన్స్ బరీ తదితరులు పాల్గొన్నారు.

## చతుర్విద ప్రక్రియ లలో భోధనాంశాలపై గణిత ఉపాధ్యాయులకు శిక్షణ




**హుజురాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు):**
హుజురాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఎఫ్ఎల్ఎన్ గణితం 2 రోజుల అవగాహన కార్యక్రమాన్ని కోర్స్ డైరెక్టర్ సానే అనురాధ ప్రారంభించగా న్యాలమడుగు శ్రీధర్ జిల్లా పరిశీలకులు, యాలం కొండాల్ రెడ్డి డిఆర్పి లు సందర్శించి 35 ప్రాథమిక %ఙ% ప్రాథమికోన్నత పాఠశాలల నుండి వచ్చి శిక్షణ తీసుకుంటున్న 36 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.... 1-5 విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండీ వర్క్ బుక్స్ తో పాటుగా పీరియడ్ ప్లాన్స్ అందివ్వడంతో ఉ పాధ్యాయుల బోధన అనంతరం విద్యార్థులకు అభ్యసన కృత్యాలు ఇవ్వడం వలన విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవడం సులభతరం అవుతుంది. గణితంలో చతుర్విధ ప్రక్రియలను సాధన చేయించాలి. పీరియడ్ ప్లాన్ ఆధారంగా ఎఫ్ఎల్ఎన్ ని సక్సెస్ చేయాలి. బహుళ తరగతి బోధనకి ఈ వర్క్ బుక్స్ ఎంతో ఉపయోగ పడునని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఏనుగు ప్రతాప రెడ్డి, పత్తేం శ్రీనివాస్, సీఆర్పి లు రంగు దామోదరా చారి, తాళ్లపెల్లి అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.



**జనగామ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద లక్ష్మీగణపతి దేవాలయంలో సంకట చతుర్దశి సందర్భంగా అన్నదానం నిర్వహించిన బజ్జూరి శ్రీధర్, కొత్తపల్లి ధనాసాగర్, గాజుల శేఖర్, కొత్తపల్లి ప్రకాష్, నాగమల్ల సంతోష్, కొత్తపల్లి సుధాకర్, బుక్క శ్రీధర్, చుక్కారపు శ్రీనివాస్.**

# పార్లమెంటులో అధికార, విపక్షాల వైఫల్యం!

మణిపూర్‌లో జరుగుతున్న నరమేధానికి విపక్షాలు ఎలాంటి జవాబుదారీ వహించడం లేదు. విపక్షాలు మణిపూర్ ఘటన విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. పార్లమెంట్ సభా సమయాన్ని వృధా చేశారు. నిజంగానే ఈ సమస్యలపై చర్చించాల్సి ఉంటే ఎప్పుడో చర్చించేవారు. ఏదో ఓ సెక్షన్ మీద చర్చించి.. ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉన్నా కోల్పోయారు. అంతేగాకుండా.. అవిశ్వాసం ప్రతిపాదించడం ద్వారా మోడీ నెత్తిన పాలుపోసినట్లు అయ్యింది. ఈ అంశాన్ని ఆధారంగా మోడీ విపక్షాలను ఏకి పారేయడం ఖాయం. దాదాపు గత మూడు మాసాలుగా జాతీయ రాజకీయ పరిణామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న మణిపూర్ ఘటనలు నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనను ఎండగట్టడానికి వచ్చిన అవకాశాన్ని విపక్షాలు వదులుకున్నాయి. ఇది ఓ రకంగా ప్రజలకు ద్రోహం చేసినట్లుగానే భావించాలి. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసను అరికట్టి, శాంతిని తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని దేశం ఆశించింది. ఎవరైనా ఇదే ఆశిస్తారు. వాస్తవంగా అక్కడ జరుగుతున్నది ఎవరూ ఊహించనిది. సున్నితమైన ఈశాన్య రాష్ట్రంలో చెలరేగుతున్న విషాదాన్ని గుర్తించి పార్లమెంటులో మాట్లాడేందుకు అవకాశం రావాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించని పార్లమెంట్ మోడీ కోసమా లేక.. విపక్షాల కోసమా అన్నది ఆలోచించాలి. దేశ ప్రధాని మోడీ కూడా ఈ విషయంలో మొండిగా తిరస్కరిస్తున్నారు. డబుల్ ఇంజను ప్రభుత్వం గురించి గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్రాల్లోరెండు చోట్లా బిజెపి ప్రభుత్వాలే వున్నాయి. అయినా ఇరు పక్షాలు కళ్లు తెరవడం లేదు. ఈ ప్రభుత్వం ఎవరికీ జవాబుదారీ వహిస్తుందా అన్నది అర్థం కావడం లేదు. జాతులు, తెగల మధ్య హింసాకాండతో మణిపూర్ అట్టుడుకుతుంటే.. దానిగురించి చర్చించాలన్న ఆలోచన చేయకపోవడం దారుణం కాకుంటే మరోటి కాదు. ఇంతవరకు 150 మందికి పైగా చనిపోయినా ఈ దేశానికి పట్టదా అన్న ఆందోళన కలుగుతోంది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ ప్రభుత్వం, ప్రతిపక్షం కలసి ఉమ్మడి నిర్ణయం తీసుకోవాల్సింది పోయి ఎవరికి వారు బిగుసుకోవడం ఎంతవరకు సమంజసమో ఇరు పక్షాలు ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవాలి. మణిపూర్‌లో ఇప్పటికే వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా మహిళలపై భీతిగొలిపే రీతిలో నేరాలు జరుగుతున్నాయి. ఈ పరిణామాలను యావద్దేశం తీవ్ర ఆందోళనతో తిలకిస్తున్నది. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసను అరికట్టి, శాంతిని తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. వాస్తవంగా అక్కడ జరుగుతున్నది ఎవరూ ఊహించనిది. సున్నితమైన ఈ ఈశాన్య రాష్ట్రంలో చెలరేగుతున్న విషాదాన్ని గురించి మాట్లాడేందుకు దేశ ప్రధాని మొండిగా తిరస్కరిస్తున్నారు. ప్రధానిగా, మణిపూర్‌లో జరుగుతున్న నరమేధానికి ఎలాంటి జవాబుదారీ వహించడం లేదు. ఇదొక్కటే కాదు.. ఏ అంశంపైనా పెద్దగా స్పందించడం లేదు. గొడవ చేస్తే రాజకీయ మైలేజీ వస్తుందని విపక్షాలు దురాలోచనలో ఉన్నాయి. అందుకే చర్చకు ముందుకు రావడం లేదు. ధరలు, జిఎస్టీ లాంటి సమస్యలపైనా చర్చించడం లేదు.

ఎందుకంటే ప్రభుత్వమే మంటపెడుతూ ప్రజలను కాల్చుకుని తింటుంటే ఎవరేం చేయగలరు. నిస్సిగ్గుగా మాట్లాడుతున్న బిజెపి నేతలు దేశహితాన్ని పణంగా పెట్టారు. ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. కేవలం రాజకీయ విన్యాసాలు తప్ప మరోటి సాగడం లేదు.ధనికులు,పేదల మధ్య అంతరం పెరుగుతోంది. కేంద్రంలో అధి కారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వమే దీనికి కారణం. ప్రభుత్వ నిర్ణయాల వల్లే దేశంలోని 25 కోట్ల కుటుంబాలు అష్టకష్టాలు అనుభవిస్తున్నాయి. ధనికులు, పేదల మధ్య అంతరం మరింత పెరిగిందన్న ఆందోళన వస్తోంది. ఉపాధి, పొదుపు, పెట్టుబడులు, ఉత్పత్తి, వినియోగం అనేవి ఆర్థికవ్యవస్థకు ఐదు స్తంభాలు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల ఆ స్తంభాలు ఊడి పోయాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## బహుముఖ ప్రజ్ఞాశాలి చక్రపాణి...

### ఆగస్టు 5...చక్రపాణి జయంతి




మన తెలుగు సంస్కృతికి ప్రతీక, భారతీయ సనాతన సంప్రదాయానికి పతాక, చక్రపాణి మానస పుత్రిక, బి.నాగిరెడ్డి పిల్లల పత్రిక%ా%చందమామ. దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం, 1947 జూలై నెలలో తొలిసారిగా 'చందమామ' ఆవిష్కృతం అయింది. చందమామ స్థాపించాలనే ఆలోచన పూర్తిగా చక్రపాణిదే.

వాస్తవంగా చక్రపాణి కలంపేరు. ఆయన అసలు పేరు ఆలూరు వెంకట సుబ్బారావు (ఆగష్టు 5, 1908 – సెప్టెంబరు 24, 1975 ). బహుభాషావేత్త, తెలుగు రచయిత, పత్రికా సంపాదకుడు, సినీ నిర్మాత, దర్శకుడు. చందమామ – విజయా కంబైన్స్ నిర్మాణ సంస్థను స్థాపించిన వారిలో ఒకరు. చక్రపాణి గుంటూరు జిల్లా తెనాలిలో 1908, ఆగష్టు 5 న ఒక మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో గురవయ్య, వెంకమ్మ దంపతులకు జన్మించాడు. క్షయ వ్యాధిగ్రస్తుడై 1932 లో మదనపల్లె వెళ్లాల్సి రాగా , ఒక పండితుని సాయంతో బెంగాలీ భాష నేర్చుకున్నాడు. అలా బెంగాలీ నవలలను తెలుగు లోకి అనువదించడం మొదలు పెట్టాడు.

ముఖ్యంగా వాగ్దత్త, సుభద్ర, పల్లీయులు, చంద్రనాథ్, దేవదాస్, పరిణీత, నవ విధాన్, బడాదీది, పతివ్రత, హేమాంగిని, నిష్కృతి, మా వారు, వంటి శరత్ రచనలను తెలుగులో అనువదించాడు. రచయితగా, అనువాదకుడిగా పేరు సంపాదించడంతో సినిమా అవకాశాలు వెతుక్కుంటూ రాగా,1940 లో ముంబైలోని ఫేమస్ ఫిలింస్ వారి ధర్మపత్ని కోసం మాటలు వ్రాసాడు. 1945లో బి.ఎన్. రెడ్డి, మూలా నారాయణస్వామి కలిసి వాహినీ సంస్థ బ్యానర్ మీద 'స్వర్గసీమ' నిర్మించగా కోసం చక్రపాణికి సంభాషణల రచన అవకాశం కల్పించారు.

1949 లో చక్రపాణికి బి.నాగిరెడ్డి తో స్నేహం ఏర్పడడం ద్వారా వారు విజయా ప్రొడక్షన్స్ స్థాపించి, తొలి ప్రయత్నంగా 'షావుకారు' (1950) చిత్రాన్ని ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించగా, ఈ సినిమాకి కథ, సంభాషణలు చక్రపాణి సమకూర్చాడు. 1951 లో అఖండ విజయం సాధించిన 'పాతాళ భైరవి' చిత్రాన్ని నిర్మించగా, వాహినీ స్టుడియోలో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 35 చలన చిత్రాలను రూపొందించారు. విజయా ప్రొడక్షన్స్ క్రింద మాయాబజార్, గుండమ్మ కథ, మిస్సమ్మ, సి.ఐ.డి. అప్పు చేసి పప్పు కూడు లాంటి గొప్ప సినిమాలు తీశారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

చక్రపాణి , నాగిరెడ్డితో కలసి1947 జూలై లో పిల్లల కోసం చందమామ కథల పుస్తకం ప్రారంభించాడు. చందమామ స్థాపించాలనే ఆలోచన పూర్తిగా చక్రపాణిదే. 1934-1935 లో కొడవటిగంటి కుటుంబరావుతో కలసి తెనాలిలో యువ మాసపత్రికను ప్రారంభించాడు.1939 లో సి.పుల్లయ్య ధర్మపత్ని, తర్వాత శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ చిత్రానికి కథలు చక్రపాణి రాశారు. రచయితగా, నిర్మాతగా, దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన చక్రపాణి సెప్టెంబరు 24, 1975 న ఈ లోకాన్ని వదిలి వెళ్లాడు.

## బహుమతి...



ఎనిమిదవ తరగతిలోకి పెద్ద సారు వచ్చారు. అతడు వచ్చాడంటే ఏదో ఒక విషయం చెప్పడానికి వస్తాడని పిల్లలంతా అనుకుంటారు. అతడు క్లాసులోకి అడుగుపెట్టగానే నమస్కారం సార్ అంటూ విద్యార్థులు లేచి బిల బిల మంటూ నిలబడ్డారు. అతడు తన చేతితో సైగ చేస్తూ పిల్లల్ని కూర్చోమన్నాడు. అందరూ కూర్చొని హెడ్మాస్టర్ సార్ ఏమి చెబుతాడోనని నిశ్శబ్దంగా ఎదురుచూడ సాగారు. " హాయ్ పిల్లలూ ... రేపటినుండి మనకు దసరా సెలవులు. కాబట్టి మీరంతా జాగ్రత్తగా సెలవులను ఎంజాయ్ చేయండి. ఈత కోసం చెరువుకుంటలలోకి ఒంటరిగా వెళ్లవద్దు. బతుకమ్మ పూల కోసం జాగ్రత్తగా వెళ్ళండి. అమ్మమ్మ, నానమ్మల ఇంటికి వెళ్లి హాయిగా సెలవులు గడపండి. వాళ్లు చెప్పిన కథలను వినండి. మీకు తోచిన కథలను వాళ్లకు చెప్పురి. సెలవులు అయిపోయినంక స్కూలుకు రండి. వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగ ఎలా చేశారో, సెలవులను ఎలా గడిపారో తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఒక వ్యాసం రాయండి. వాటన్నింటినీ తెలుగు టీచర్ కు ఇవ్వండి. బాగా రాసిన వారికి బహుమతులు ఉంటాయి" అని తెలిపారు. నవంబర్ 14 బాలల దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తాం అని కూడా అన్నారు. పిల్లలంతా సరే సార్ అంటూ తలలు ఊపారు. టన్ టన్ టన్ మంటూ ఇంటి బెల్ కొట్టగానే పిల్లలంతా ఎంతో హుషారుగా ఇంటికెళ్లారు. ఆ బహుమతులను తామే పొందాలని ఎవరికి వారే ఊహించుకున్నారు. తెల్లారి నుండే అమ్మమ్మ, తాతయ్యల ఇండ్లకు వెళ్లారు. అదే రోజు పెత్తారమాస కావడంతో ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ మొదలైంది. పిల్లల సంతోషానికి అవధులు లేవు. గడ్డి పూలు,గోరింక పూలు తేవడానికి బావుల దగ్గరికి వెళ్లారు. కనిపించిన రకరకాల పూలను తెంపుకొచ్చారు. పచ్చని పంట పొలాలను ఆస్వాదించారు. రకరకాల ప్రకృతిలోని చెట్లను కనులారా చూశారు. ఆ వాతావరణం చూసిన పిల్లలకు వింత లోకం అనిపించింది. తెచ్చిన వివిధ పూలతో సాయంత్రం అమ్మమ్మలు,నానమ్మలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. ఇంటి ఆడపిల్లలు కొత్త బట్టలు ధరించి గుడి దగ్గర బతుకమ్మ పాటలు పాడుకుంటూ ఎంతో సంబురంగా బతుకమ్మ ఆడారు. ఆ తర్వాత వాటిని అన్నదమ్ముల సహాయంతో చెరువు నీటిలో వదిలి వాయనం తీసుకున్నారు. ఇట్లా నవరాత్రులు ఆడినంక జోర్దార్ గా దసరా పండుగ చేశారు.

పిల్లలకు సెలవు దినాలలో పల్లె వాతావరణం బాగా నచ్చింది. వరుసలతో పిలుచుకున్న జనం... నీతి నిజాయితీగా ఉండే గుణాలు, కపటం అంటే ఏమిటో తెలియని మనుషులు, పక్షుల కిలకిల రావాలు, జంతువుల అరుపులు ఎంతో గమ్మత్తుగా అనిపించినవి. చూస్తుండగానే సెలవులన్నీ తొందరగా అయిపోయినవి. వెంటనే వదిలి వెళ్లాలని లేకున్నా తప్పని పరిస్థితుల్లో ఎంతో హృద్యంగా సొంత ఇండ్లకు వచ్చారు . బడికి వచ్చేటప్పుడు పూసగుచ్చినట్లుగా అన్ని అంశాలను రాసి తెలుగు ఉపాధ్యాయురాలికి వ్యాసాలను అందజేశారు. ఇక ఆ సంగతే మర్చిపోయారు. ఈ లోగా బాలల దినోత్సవం రానే వచ్చింది. పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడింది. పిల్లలు, టీచర్లు ఎంతో ఉత్సాహంగా వాళ్ల వాళ్ల పనులలో నిమగ్నమయ్యారు.

మధ్యాహ్నం రెండు గంటలకు బాలల దినోత్సవం కార్యక్రమము ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేశారు. పిల్లలు,టీచర్లు అందరూ పాఠశాల స్టేజి వద్ద సమావేశం అయ్యారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వేదిక మీదకి అతిథులను ఆహ్వానించాడు మొదటగా హెడ్మాస్టరు సమావేశం ప్రాధాన్యత గురించి చెప్పారు. 9వ తరగతి శృతి పాట పాడింది. పదవ తరగతి విద్యార్థులు గ్రూప్ డాన్స్ కూడా చేశారు. ఒకరిద్దరు ఉపాధ్యాయులు కూడా మాట్లాడారు. తదనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన అనూష తన వ్యాసాన్ని స్టేజ్ మీద నుండి చదివి వినిపించారు. వ్యాసం బాగా రాసి ప్రథమ బహుమతి పొందినందుకు చప్పట్లు మారుమ్రోగాయి. బహుమతి పొందిన అనూషను అందరూ అభినందించారు.

**– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి. 9441561655**

## ప్రపంచంలోని లగ్జరీ రైలు ప్రయాణాలు..!

ప్రతి ఒక్కరికి తమ చిన్నతనంలో విహారయాత్రకు కుటుంబంతో కలిసి రైలులో ప్రయాణించాలనే కోరిక ఉంటుంది. రైలు ప్రయాణాలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించడానికి సులభమైన, అత్యంత అనుకూలమైన మార్గం. అదేవిధంగా కిటికీలోంచి ల్యాండ్‌స్కేప్‌ని ఆస్వాదించడం అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. ప్రతి రైలు స్టేషన్‌లో వేర్వేరు విక్రేతలు ,వివిధ శబ్దాలు చెవిలో మోగుతున్నప్పటికీ రైలు ప్రయాణాలు చాలా సౌకర్యవంతంగా ,విశ్రాంతిగా ఉంటాయి. కానీ ప్రపంచవ్యాప్తంగా కొన్ని రైలు ప్రయాణాలు మనం ఊహించిన దానికంటే గొప్ప విలాసాన్ని అందిస్తాయి. ఓరియంట్ ఎక్స్‌ప్రెస్.. 1883 అక్టోబరు 4న ప్రారంభమైనప్పటి నుండి ఈ రైలు విలాసవంతమైన ప్రయాణ చరిత్రను మార్చింది. బెల్జియన్ ఇంజనీర్ జార్జెస్ నాగెల్‌మేకర్స్ యునైటెడ్ స్టేట్స్‌లో ప్రపంచంలోనే మొదటి స్లీపింగ్ కార్ రైల్‌రోడ్‌లను రూపొందించారు. ప్రఖ్యాత థ్రిల్లర్ రచయిత అగాథా క్రిస్టీ కూడా తన నవల మర్డర్ ఆన్ ది ఓరియంట్ ఎక్స్‌ప్రెస్‌లో రైలు పేరును ఉపయోగించారు. ఈ కళాఖండాన్ని ఆర్ట్ డెకో శైలిలో రూపొందించారు. ఈ రైలు పారిస్ మిలన్ ,వెనిస్ మీదుగా ఇస్తాంబుల్ వెళుతుంది. 1977 మే 20న ఈ రైలు తన చివరి ప్రయాణాన్ని చేసింది.ప్యాలెస్ ఆన్ వీల్స్.. ప్యాలెస్ ఆన్ వీల్స్ రైలు మిమ్మల్ని రాజస్థాన్ ,ఆగ్రాలోని ప్రకృతి దృశ్యం గుండా రాజనీతి, విలాసవంతమైన ప్రయాణంలో తీసుకువెళుతుంది. ఈ రైలు ప్రయాణం ఈ చారిత్రాత్మక నగరాల సాంస్కృతిక సూక్ష్మభేదాలను అనుభవించడంలో మీకు సహాయపడుతుంది.

# ప్రపంచ పాలన పటిష్టపడాలి..

ప్రపంచం ప్రమాదకర భౌగోళిక రాజకీయ మాంద్యంలోకి ప్రవేశిస్తోంది. ఆర్థిక వ్యవస్థ లాగే, భౌగోళిక రాజకీయంఎగుడు దిగుళ్ళలో ఉంది. కొవిడ్ విశ్వమహమ్మారితో సమస్య తీవ్రతరం, శీఘ్రతరం అయింది. ప్రపంచం పతన దిశలో ఉంది. విశ్వమహమ్మారితోనేకాక ఇతర కారణాలతోనూ దిశ మారింది. అర్థవంతమైన, నిర్మాణాత్మక మౌఖిక చర్చలకు, కలిసి పని చేయడానికి అవకాశాలు తగ్గాయి. సమీప భవిష్యత్తులో, భౌతిక సమావేశాలలో అభిప్రాయాలు, ఆలోచనలను పంచుకోవచ్చని ఆశిద్దాం. ప్రపంచ ప్రధాన శక్తుల మధ్య సఖ్యత లేకుంటే ఏ సమస్యా పరిష్కారం కాదు. చైనా, అమెరికా, రష్యాలు చర్చించాలి. మిగతా దేశాలూ భిన్నాభిప్రాయాలను అధిగమించి పరస్పర సహకార మార్గాలను వెతకాలి. ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రపంచం సామరస్యపూర్వకంగా కలిసి పని చేయకుంటే, నేటి భౌగోళిక రాజకీయ మాంద్యం అన్ని దేశాలకు పెనుముప్పు కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్త శాంతి నిర్వహణలో ఐక్యరాజ్య సమితి (ఐరాస) సామర్థ్యాన్ని కొవిడ్ తీవ్రంగా దెబ్బ తీసింది. విశ్వమహమ్మారి ప్రారంభ దశలో 2020 మే- జులైల మధ్య సహకరించే దేశాల నుండి సైనిక దళాలు, పోలీసుల భ్రమణాన్ని స్తంభింపచేసింది. ఐరాస తన పనిని ప్రాథమిక వాస్తవానుగుణంగా మార్చుకోవల్సివచ్చింది. పోలీసు అధికారులు, సైనికులు, పౌరశాంతి పరిరక్షకులు సామాజిక ఏకాకులై పని చేయాల్సి వచ్చింది. పలు దేశాల్లో సామాజిక దూరం కొనసాగుతోంది. విశ్వమహమ్మారి -ప్రేరిత ప్రపంచ మాంద్యం, దాని ప్రభావాలు ఐరాస శాంతి కార్యకలాపాలపై ఆర్థిక పరిధిని గీశాయి. శాంతి పరిరక్షణ బడ్జెట్ 800 నుండి 600 కోట్ల డాలర్లకు తగ్గింది. పదేళ్లలో బహు పాక్షికత వివాదం, ప్రధాన శక్తుల మధ్య శత్రుత్వం, ఐరాస భద్రతా మండలి కొత్త శాంతి పరిరక్షక కార్యకలాపాలకు అధికారం ఇచ్చే అవకాశాలను చూడొచ్చు. అప్పటికి అంతర్జాతీయ వ్యవస్థ మరింత ఏకీకృత కొత్త ప్రపంచ క్రమానికి సర్దుకుంటుంది. శాంతి- నిర్మాణంలో అంతర్జాతీయ సమా జం పాత్ర గురించి నూతన ప్రపంచ అవగాహన ఏర్పడుతుంది. కొత్త బహుపాక్షిక రూపాలు మరిన్ని దేశాలకు ప్రయోజనం చేకూరుస్తాయి. బహు పాక్షికత కొత్త రూపాల అన్వేషణలో ఐరాస కీలక పాత్ర పోషిస్తుంది. ఐరాస బహు పాక్షికత మధ్య సమతుల్యతను సాధించాలి. సార్వత్రిక నియమాలను నిర్వచించాలి. ఏకాభిప్రాయాన్ని చేరుకోలేనప్పుడు ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ఎక్కువ సౌలభ్యాన్ని అందించేది బహుపాక్షికత. ప్రాథమిక సూత్రాలను నిర్ధారిస్తూ ప్రతినిధులు, జవాబుదారీ మధ్యవర్తి సంస్థలు నిష్పక్షపాతంగా అమలు చేయగల ఆమోదిత చట్టబద్ధ సాధారణ నియమాల సమితిని రూపొందించాలి. 1.ప్రపంచ దేశాలు ఇతరులకు హాని కలిగించడం, నీ పొరుగువాడు బిక్షగాడు విధానాలను మానాలి. 2. దేశాలు సైబర్, ఆర్థిక, ఆర్థికేతర రంగాల్లో తమ హద్దులను నిర్ధారించుకోవాలి. 3. వాతావరణ పర్యావరణ మార్పులతో సహా అనేక సమస్యలపై ప్రపంచ దేశాలు సామాన్యులకు సమర్థవంతంగా సహకరించాలి. 4. ప్రపంచ ప్రజా వస్తువుల ఉత్పత్తికి దేశాలు సహకారాన్ని పెంచుకోవాలి. 5.దేశాలు ప్రపంచ ఆర్థిక వృద్ధి, అభివృద్ధిని ప్రోత్సహించాలి. ప్రపంచ సమస్యలను కలిసి పరిష్కరించుకోవాలి.

సంస్థాగత వైవిధ్యం, ఆమోదించబడిన బహు పాక్షికతల కొత్త ఒప్పందానికి పునాది వేసే సూత్రాల సమితిని అభివృద్ధి చేయడంలో ఐరాస ప్రధాన పాత్ర పోషించాలి. బహుపాక్షిక ప్రయత్నాల్లో భాగంగా, జాతీయ, బహుపాక్షిక లక్ష్యాలను ఏకీకృతం చేయడంలో ముఖ్యపాత్రను పోషిస్తూనే, ప్రజల శ్రేయస్సును ప్రోత్సహించాలి. ప్రపంచానికి సమ్మిళిత విధానం అవసరం. ప్రపంచం కొత్త ప్రపంచక్రమం, ప్రపంచ పాలన నిర్మాణాన్ని స్థాపించే దశలో ఉంది. రాజకీయ, సైనిక సమూహాలు అమలులో ఉన్న ప్రపంచక్రమాన్ని క్షీణింపజేశాయి. ప్రపంచపాలనా వ్యవస్థను విభజించి, విచ్ఛిన్నం చేశాయి. ఈ పరిస్థితులలో, ప్రపంచ పాలనాక్రమ పునర్నిర్మాణం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రపంచ సమూహాల ప్రాథమిక నియమాలు, వివిధ రంగాలను నియంత్రించే అనువర్తన- ఆధారిత నిర్దిష్ట నియమాలతో కొత్త ప్రపంచ పాలనా వ్యవస్థపై ఏకాభిప్రాయం సాధించాలి. ప్రాథమిక నియమాలు, సాధారణ, విస్తృత ఆమోదిత సూత్రాలు, విధివిధానాలు, ఐరాస సూత్రాలను చాలా దేశాలు నిర్లక్ష్యం చేశాయి. అంతర్జాతీయ సంస్థలపై అమెరికా పెత్తనం చలాయిస్తోంది. విశ్వమహమ్మారి అనంతర ప్రపంచ ఆర్థిక పునరుద్ధరణ అసమతుల్యమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు, ముఖ్యంగా తక్కువ- అభివృద్ధి చెందిన దేశాలు కరువు, ఆర్థిక శరణార్థుల సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఇది వారి అభివృద్ధిని అడ్డుకోవచ్చు. కాబట్టి ప్రపంచం అభివృద్ధి లోటులను ఎదుర్కోవాలి. ఉమ్మడి ప్రయోజన సూత్రాన్ని సమర్థిస్తూ సహ- అభివృద్ధిని ప్రోత్సహించాలి. ఈ విషయంలో, వివిధ దేశాల ప్రత్యేక అవసరాలపై శ్రద్ధ చూపడం, వారి రుణాల చెల్లింపును మినహాయించడం లేదా వాయిదా వేయడం సహాయకరంగా ఉంటుంది.అంతేకాక అంతర్జాతీయ సమాజం తీవ్రవాద వ్యతిరేకతపై ద్వంద్వ ప్రమాణాలను మానాలి. అణు భద్రత, సైబర్ భద్రతపై ఒప్పందాల అనుకూలీకరణకు ప్రయత్నించాలి.ప్రపంచ పాలనలో ఐరాస ప్రధాన హోదా పటిష్టతకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు, వివిధ దేశాల మధ్య సమన్వయ సాధనకు జి20 వేదికను ఉపయోగించుకునే సమగ్ర, న్యాయ చట్ర రూపకల్పనకు అంతర్జాతీయ సమాజం విశ్వవ్యాప్త పాలనా వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ప్రాంతీయ పాలన యంత్రాంగాలు, ప్రపంచ పర్యావరణ, ప్రజారోగ్య, దక్షిణ- సహకారాన్ని ప్రోత్సహించాలి.

# ఎఫ్.సి.ఐ. గిడ్డంగులను సందర్శించిన విద్యార్థులు



జమ్మికుంట (ప్రజామంటలు)

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు స్థానిక భారత ఆహార సంస్థ గిడ్డంగులను సందర్శించారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ కుల్లాయప్ప నాయక్ మాట్లాడుతూ అహర కొరత రాకుండా ఉండటానికి ఆహార భద్రత కోసం ఎఫ్.సి.ఐ. గిడ్డంగులను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ గిడ్డంగులు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంటాయని చెప్పారు. గిడ్డ%శీ%గులలో బియ్యం నిలువ వాటి సరఫరా తదితర అంశాలను విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఎఫ్ సి ఐ డిపో మేనేజర్ కుళ్ళయప్ప, క్వాలిటీ మేనేజర్ ప్రకాష్, ఇతర మేనేజర్లు శ్రీధర్, వెంకట నారాయణ, ఆనంద్, సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీపీ నిధులతో కేజీబీవీకి నీటి సౌకర్యం నీటి సరఫరా పైప్ లైన్ పనులను ప్రారంభించిన ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్



భీమదేవరపల్లి ఆగస్టు 04 (ప్రజామంటలు)

నిరుపేద అనాధ బాలికలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను ఇస్తున్న కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో నీటి కొరత తీవ్రంగా ఉంది. విషయం తెలుసుకున్న ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ తన ఎంపీపీ నిధుల నుండి 2 లక్షల 50 వేలతో నీటిని అందించేందుకు శుక్రవారం నీటి సరఫరా కొరకు పైపులైన్ పనులను ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పిట్టల జ్యోతి ఎంపీపీకి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి, పంచాయతీ సెక్రటరీ సురేందర్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల మహాధర్నాను విజయవంతం చేయండి




జనగామ ఆగస్టు 04 (ప్రజామంటలు):

గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం హైద్రాబాద్ లో జరిగే మహాధర్నా ను విజయవంతంచేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలు నాణ్యమైన విద్యకు చిరునామాలుగా గుర్తించబడ్డాయని ,కానీ పనిచేసే ఉపాధ్యాయులకు విద్యాబోధనతో పాటు విద్యేతర పనులు అప్పగిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, విద్యాబోధనతో పాటు డిప్యూటీ వార్డెన్, కేర్ టెకర్, హౌస్ మాస్టర్ సూపర్ వైసరీ స్టడీస్, ఎస్కార్ట్, నైట్ స్టే డ్యూటీలతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని బోధనేతర పనుల భారంతగ్గించి స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పించాలని ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా ప్రభుత్వం వైపు నుండి స్పందన లేదని, తప్పనిసరి పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సుధీర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల ఎమ్మార్వో గా ఇటీవల జన్నారం నుంచి బదిలీ అయి వచ్చిన ఇట్యాల కిషన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను, ఆర్డీవో రాజేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు.

# రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు పై సుప్రీంకోర్టు స్టేకాంగ్రెస్ శ్రేణులు హర్షం

### - మోడీ నియంతృత్వ పాలనకు సుప్రీం కోర్టు తీర్పు చెంప పెట్టు



జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పై కాంగ్రెస్ శ్రేణులు వర్షంలోనూ టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. రాహుల్ గాంధీ కి అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రశ్నించే వారిని అనగ ద్రొక్కే కేంద్ర ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... భారత్ జోడో యాత్రతో కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ యాత్ర చేపడితే యాత్ర కు వచ్చిన అపూర్వ స్పందన, ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక, మోడీ పాలనలో అవినీతి ని ప్రశ్నించినందుకు వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే, సుప్రీం కోర్టు మోడీ నియంతృత్వ పాలనకు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చి, ప్రజాస్వామ్యన్ని పరి రక్షించింది. మోడీ పాలనలో అవినీతి, అక్రమాలను నిలదీస్తే అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని, ప్రశ్నించే గొంతు అణచి వేస్తున్నారు.రాహుల్ గాంధీ పై బిజెపి కుట్ర పూరిత కేసులు పెట్టింది. సుప్రీంకోర్టు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్లేపల్లి దుర్గయ్య, గుండా మధు, గాజుల రాజేందర్, మొజొద్దిన్, బీరం రాజేశం, నేహాల్, చాంద్ పాషా, రమేష్ రావు, కమటల శ్రీనివాస్, పుప్పాల అశోక్, అజార్, రజనీ కాంత్, మొహమ్మద్ హబీబ్, మారు గంగారెడ్డి, రాధా కిషన్,చిట్ల అంజన్న, సావాన్ తోట నరేష్, రోహిద్, సిరాజ్, ప్రదీప్, జమీల్, భార్గవ్ పాల్గొన్నారు.

# కథలాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ భాస్కర్

### - సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి
### - పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బేష్

జగిత్యాల ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా కథలాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాయుధ బలగాలచే గౌరవ వందనము స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. డ్యూటీ పరంగా, ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చునని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఇక్కడికి వచ్చానని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సంవత్సరం 107 కేసులు నమోదయ్యాయని అన్నారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉ న్నప్పటికీ 15 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్కు వస్తే




అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకు వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు.సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీంద్ర రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్లో తనిఖీలు పరిశీలించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష





జమ్మికుంట ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో నూతనంగా వెలిసిన రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్లో చికెన్ కు బదులు వేరే నాన్ వెజ్ పెడుతున్నారని కస్టమర్ ఫిర్యాదు చేయడం జరిగగింది. అది పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, రెడ్ బకెట్ బిర్యాని సెంటర్లో తనిఖీలు చేయగా చెడిపోయిన ఉల్లిగడ్డ, వెజిటేబుల్ నాన్ వెజ్ రెండు కలిపి ఒకటే ఫ్రిడ్జ్ లు పెట్టడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. బిర్యానీలో చికెన్ బోన్ అని వారు ఇవ్వగా వేరే ఏదో ఒక జంతువు బొక్క వచ్చిందనటంతో దాన్ని ల్యాబ్ కి పంపుతున్నామని 14 రోజుల్లో ల్యాబ్ నుండి రిపోర్ట్ వస్తుందని ఆ తర్వాత చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష అన్నారు. ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు సజ్జు మహమ్మద్ అన్నారు.

# ఏఎన్ఎం ల అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేసిన పోలీసులు ఎక్కడికక్కడ ఏఎన్ఎం ల అరెస్టులు




జగిత్యాల ఆగస్టు 04 (ప్రజామంటలు)

సెకండ్ ఏఎన్ఎం లను ఏలాంటి షరతులు లేకుండా సర్వీస్ లను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి ఏఎన్ఎం ల సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ముట్టడిని భగ్నం చేయాలని తెలంగాణాలో అన్ని జిల్లాల్లో సెకండ్ ఏఎన్ఎమ్ లను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు పోలీస్ స్టేషన్ లకు తరలి చారు. జగిత్యాల జిల్లానుండి అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా కోరుట్లలో రెండవ ఏఎన్ఎం ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ, బీరుపూర్, జగిత్యాల, వెల్గటూరు తదితర పోలీస్ స్టేషన్లో పలువురు ఏఎన్ఎం లను పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్బంగా సంఘాల నేతలు మధురిమ, పడాల మమతలు మాట్లాడుతూ.... 16 సంవత్సరాల నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న పురుష హెల్త్ అసిస్టెంట్ లను ఏ రకంగా అయితే ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేశారో అదేవిధంగా మాతో పాటు హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) నీ కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను, ఇబ్బందులను ఇప్పటికే చాలాసార్లు మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ,పలువురు ఎమ్మెల్యేలను కలిసి విన్నవించిన ఏఎన్ఎంల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉన్నాయని వారు వాపోయారు. తమ విన్నపాన్ని పట్టించుకోకపోవడంతో శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి సెకండ్ ఏఎన్ఎంలు పిలుపునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ మమ్మల్ని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని సంఘాల నేతలు గాండ్ల మధురిమ, పడాల మమత లు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

## జర్నలిస్ట్ కొండల్ రెడ్డిని పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



హుజురాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోనీ పదో వార్డులో శుక్రవారం హుజురాబాద్ నమస్తే తెలంగాణ ఆర్ సి ఇంచార్జ్ గూడూరు కొండల్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో వర్దినేని రవీందర్ రావు, సీనియర్ రిపోర్టర్ మండల యాదగిరి, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ కు సన్మానం



జగిత్యాల/ హైదరాబాద్ ఆగస్టు 04 (ప్రజామంటలు)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశం శుక్రవారం మాజీ ఎంపీ, కమిటీ చైర్మన్ మధుయాస్కీ అధ్యక్షతన హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్, ముంజాల రఘువీర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మధుయాష్కీ ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అలుక వినోద్ కుమార్ ను సన్మానించిన న్యాయవాదులు



ధర్మపురి ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ గా అలుక వినోద్ కుమార్ ను రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ నియమించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్వర్యంలో వినోద్ ను శాలువాతో న్యాయవాదులు బెత్తపు లక్ష్మణ్ .గడ్డం లింగారెడ్డి. అప్పాల నిరంజన్ రౌత్ రాజేష్, రామడుగు రాజేష్, , సంబరాజుల కార్తిక్, గూడ జితేందర్ రెడ్డి జాజాల రమేష్. బత్తిని ఇంద్రకరణ్, సన్మానించి అభినందనలు తెలిపారు.

## రైతులకు పూర్తి రుణ మాఫీ సీఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం



ధర్మపురి ఆగస్ట్ 04 (ప్రజామంటలు)

ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న రైతులకు పూర్తి రుణ మాఫీ ని ప్రకటించిన సందర్భంగా, హర్షం వ్యక్తం చేస్తూ....మంత్రి ఆదేశాల మేరకు ధర్మపురి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



భీమదేవరపల్లి మండలం ములకనూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు దొంగల కొమురయ్య తన బాల్యమిత్రుడు, తెలంగాణ రాష్టంలో భారతీయ జనతా పార్టీని స్వల్ప కాలంలో రాష్ట్రంలో నలుమూలల విస్తరింపజేసి, ఇటీవల జరిగిన పలు ఎలక్షన్లలో పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి, ప్రజా సంగ్రామ యాత్రతో పార్టీ కార్యకర్తల్లో ప్రజల్లో ఉత్తేజం నింపి, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హెూదా నుండి జాతీయ ప్రధాన కార్యదర్శిగా అత్యుత్తమ బాధ్యతలు స్వీకరించనున్న బాల్య మిత్రుడిని ఢిల్లీలో కలిసి అభినందించారు.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు





**ధర్మపురి ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.సంకట హర చతుర్థి ప్రత్యేకత కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజలొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు శుక్రవారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ, స్థానిక వేదపండితులు మధు రామశర్మ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, రాజగోపాల్, పునరుద్ధరణ కమిటీ చైర్మన్, సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

### మణిపూర్ ప్మహికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా

# ప్రజా సంఘాల కొవ్వొత్తుల ర్యాలీ



**హైదరాబాద్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
గత కొన్ని రోజులుగా మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న ఘటనలకు వ్యతిరేకంగా గురువారం రాష్ట్ర పౌరహక్కుల ప్రజాసంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్ లోని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి ర్యాలీ నిర్వహించి సేవ్ విమెన్ ఇన్ మణిపూర్ , సేవ్ డెమోక్రసి ఇన్ ఇండియా అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా **PUCL** రాష్ట్ర అధ్యక్షుడు సి.హెచ్ బాలకిషన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయ వింధ్యాల తదితరులు మాట్లాడుతూ... మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు చాలా బాధాకరం అన్నారు.అక్కడ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఓ ఆర్మీ జవాన్ కుటుంబానికి కూడా రక్షణ కరువైదని విచారం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ఓ నియంత పాలన కొనసాగుతుందని వారు ఆవేదన చెందారు. అట్టి ఘటనలపై పారదర్శక విచారణ చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.పార్లమెంట్ లో పార్లమెంటేరియన్ కమిటీని పార్టీలకు అతీతంగా నియమించి అక్కడి సామాజిక పరిస్థితు లపైన విచారణ జరిపించి అక్కడి మహిళల మనోభావాలు దెబ్బతినకు ండా సరియైన దారి వేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేయలన్నారు. లేనిచో రానున్న రోజుల్లో సివిల్ వార్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. మణిపూర్ రాష్ట్రంలో ఇప్పటివరకు 60మంది మరణించారు మరియు పోలీసు కాల్పుల్లో వందల మంది గాయపడ్డారు. సైన్యం రంగంలోకి దిగడంతో సెక్షన్ 144 అమలులో ఉంది. మార్చి, 23, మైటీ లను ఎస్టి కేటగిరీలో చేర్చాలని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో మొత్తం సమస్య ప్రారంభమైంది. మెయిటీలో 53% మంది 10% భూమిని, మిగిలిన 47% జనాభా 90% భూమిని అనుభవిస్తున్నారు. మణిపూర్‌లోని 16 జిల్లాల్లో, మైతీలు 10% భూమిని ఆక్రమించుకున్న హిందువులు, కుకీలు మరియు నాగాలు 90% భూమిని ఆక్రమించుకున్నారు. కుకీలు క్రైస్తవులు, వారు జనాభాలో 45%, ముస్లింలు జనాభాలో 5% లోపల ఉన్నారు. శాసనసభలో 60 సీట్లలో 40 సీట్లల్లో మైతీలు ఉన్నారు. కుకీలకు తమ అటవీ భూమిని ఇతరులు ఆక్రమించడం ఇష్టం లేదు, ఎందుకంటే వారు తరతరాలుగా ఆక్రమణలో ఉన్నారు. ఇది తమ ప్రాచీనుల భూమిగా భావిస్తారు. మైతీలు లు విద్యావంతులుగా గుర్తించబడుతున్నారు మరియు మెజారిటీ మైతీలు ఉద్యోగాలుగా స్థిరపడ్డారు అని అంటున్నారు. గిరిజనులుగా కుకీలు పిలువబడుతున్నారు. ఎక్కువగా వీరు తమ భూమిపైనే ఆధారపడి ఉన్నారు అని అంటున్నారు మరియు వీరు తరతరాలుగా సాంప్రదాయంగా వస్తున్న తమ జంతువులను చూసుకుంటున్నారు. మణిపూర్‌లో జాతి ఘర్షణల మధ్య మహిళలపై జరిగిన లైంగిక హింసను, దేశంలోని ఇతర ప్రాంతాలలో కూడా మహిళలపై జరిగాయన హింసతో పోలిక చేస్తూ మన్నించలేమని సుప్రీంకోర్టు రెండు రోజుల కిందట పేర్కొంది. మహిళలపై హింసను ఆపాలనీ, శాంతియుత భారతదేశం కావాలి, మణిపూర్‌లో పారదర్శక విచారణను జరగాలని డిమాండ్ చేసారు, పార్టీలకు అతీతంగా పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి మణిపూర్ లో జరుగుతున్న ఘటనలపై, అక్కడి సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేసి అక్కడి ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మరియు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, మహిళలను రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ననే ఉందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పియూసిఎల్ సభ్యులు ఇక్బాల్ ఖాన్, రుద్ర హరిత్, దామోదర్ రెడ్డి, రిటైర్డ్ జడ్జి గోపాల్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ టి. తిరుమల్, ప్రభాకర్ రావు, రియాజోద్దీన్, ఎం.వి. గుణ, ఎం.డి ఖాజా, షేక్ షాజిద్, బి. వెంకట్ రెడ్డి, కె.అజయ్ కుమార్, జగదాంబ, డీఎంకే ప్రతినిధులు నగేష్, విజయ్ కుమార్, సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సుభద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సలహాదారులకు జవాబుదారీతనం ఏముంటుంది? హైకోర్టు




అమరావతి:ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర కార్యనిర్వహణ వర్గంలో ఉన్నతస్థాయి వ్యక్తులు సలహాదారుల నియామకానికి నిర్ణయం తీసుకున్నారన్న అడ్వకేట్ జనరల్ వాదనపై తీవ్రంగా స్పందించింది. ఉన్నతస్థాయి వ్యక్తులు కూడా ప్రభుత్వంలో భాగమే కానీ.. వారే ప్రభుత్వం కాదని తేల్చిచెప్పింది. వారు చట్టబద్ధపాలనను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. పరిపాలనా వ్యవహారంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. రోడ్డుమీదున్న వ్యక్తులను రాత్రికి రాత్రి సలహాదారులుగా నియమించుకోవడానికి వీల్లేదంది. బయట నుంచి ప్రభుత్వంలోకి సలహాదారులుగా వచ్చిన వ్యక్తులకు జవాబుదారీతనం ఏముంటుందని నిలదీసింది. వారి నియామకానికి నిబంధనలు, ప్రవర్తన నియమావళి ఎక్కడున్నాయని ప్రశ్నించింది. సలహాదారులు మంత్రుల సమావేశాల్లో పాల్గొంటారని.. ప్రభుత్వ టెండర్లు, కీలక నిర్ణయాలపై అంతర్గత సమాచారం వారి ద్వారా బయటకు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. సలహాదారుల నియామక రాజ్యాంగబద్ధతను తేలుస్తామని పునరుద్ఘాటించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు అంతు ఎక్కడని వ్యాఖ్యానించింది. వాదనల కొనసాగింపునకు విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్ర, జస్టిస్ ఎన్.జయసూర్యతో కూడిన ధర్మాసనం గురువారం ఈ ఆదేశాలిచ్చింది. దేవాదాయశాఖ సలహాదారుగా జ్వాలాపురపు శ్రీకాంత్ నియామకాన్ని సవాలు చేస్తూ ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధి హెచ్‌కే రాజశేఖరరావు, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారుగా ఎన్.చంద్రశేఖరరెడ్డిని నియమించడాన్ని సవాలు చేస్తూ విశ్రాంత ఉద్యోగి ఎస్.మునెయ్య హైకోర్టులో వ్యాజ్యాలు వేశారు. ఇవి గురువారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. రాజశేఖరరావు తరఫున సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ.. 'నచ్చినవారిని సలహాదారులుగా నియమించి, వారి జీతభత్యాల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి భారీగా ఖర్చు చేస్తున్నారు. సలహాదారుల నియామక వివరాలను కోర్టు ముందుంచిన ప్రభుత్వం.. నియామక నిబంధనలు, అర్హతలేమిటో అందులో పేర్కొనలేదు. సలహాదారులను నియమించే శాసనాధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. అవి రాజ్యాంగేతర నియామకాలు' అని చెప్పారు. చట్టబద్ధత లేని ఆ నియామకాలను రద్దు చేయాలని కోర్టును కోరారు. మరో పిటిషనర్ మునెయ్య తరఫున న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదన లు వినిపిస్తూ.. 'రాష్ట్ర ప్రభుత్వం 100 మందికి పైగా సలహాదారులను నియమించి, వారందరికీ క్యాబినెట్ హోదా కల్పించింది. భారీగా జీతభత్యాలు చెల్లిస్తోంది. కొందరు రాజకీయ నాయకులను సలహాదారులుగా నియమిస్తూ పునరావాస కేంద్రంగా మార్చింది' అన్నారు. సలహాదారు చంద్రశేఖరరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది హేమేంద్రనాథ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గత ప్రభుత్వ హయాంలోనూ సలహాదారులను నియమించారని, అప్పుడు ఎవరూ ప్రశ్నించలేదన్నారు. సలహాదారుల నియామకాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ జరుగుతున్నవేనన్నారు. రాజకీయ కారణాలతో వేసిన వ్యాజ్యాలను కొట్టేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ..'సలహాదారుల నియామకాన్ని నిలువరిస్తూ చట్టమేమీ లేదు. గత ప్రభుత్వాలూ సలహాదారులు, నిపుణులు, కన్సల్టెంట్లను నియమించాయి. వారి వల్ల ప్రభుత్వ పనితీరు మెరుగుపడింది. సలహాదారులు ప్రభుత్వ అధికారులు కాదు. అధికార విధుల్లో జోక్యం చేసుకోరు. అవసరానికి తగినట్లు నిర్దిష్ట కాలానికే సలహాదారులను నియమిస్తున్నాం. వారి సంఖ్య భారీగా లేదు. వారివి రాజ్యాంగేతర నియామకాలు కాదు. సలహాదారులపై గతంలో ఏవైనా క్రమశిక్షణ చర్యలు తీసుకొని ఉంటే ఆ వివరాలతో పాటు, న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను కోర్టు ముందుంచుతాం. సమయం ఇవ్వండి. సలహాదారుల నియామకంపై న్యాయస్థానం ఏదైనా విధానం, మార్గదర్శకాలు సూచిస్తే అనుసరిస్తాం' అని అన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. తాము ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వబోమని, సలహాదారుల నియామక రాజ్యాంగబద్ధతను మాత్రమే తేలుస్తామని స్పష్టం చేసింది. సలహాదారులను అన్ని ప్రభుత్వాలూ నియమిస్తున్నాయని, తాము నిర్దిష్టంగా ఏ ప్రభుత్వాన్నీ తప్పుపట్టడం లేదంటూ విచారణను వాయిదా వేసింది.



జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, చరిత్రకారుడు, డా. జైశెట్టి రమణయ్య అనారోగ్యంతో హైదరాబాదు లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా, ఆయనని పరామర్శించి, సంబంధిత వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

## తల్లి జ్ఞాపకార్థంగా గ్రామానికి బాడీ ఫ్రీజర్ అందజేసిన ఎంపీపీ దంపతులు



**భీమదేవరపల్లి ఆగస్టు 04 (ప్రజామంటలు)**
మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జక్కుల సమ్మక్క జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భర్త జక్కుల ముత్యాలు, కుమారులు రమేష్,అజయ్ కుమార్, కోడళ్ళు ఎంపీపీ అనిత, సుమలత సహకారంతో గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్ ని శుక్ర వారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ మాట్లాడుతూ, పల్లె ప్రాంతాలలో ఎవరైనా వ్యక్తి చనిపోతే ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో లేక, సుదూర ప్రాంతాలలో ఉన్న వారి బంధువులు కడసారి చూపుకు నోచుకోకుండానే అంత్యక్రియలు జరుగుతున్నందున, గ్రామంలో ధనిక, బీద ప్రజలకు ఏదో ఒక రోజు ఈ బాడీ ఫ్రీజర్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ మేరకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సమక్షంలో అందజేశారు.




జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షునిగా (మున్నూరు కాపు) వరద సాయి కుమార్ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండభేరి నరేష్ ప్రధాన కార్యదర్శి భూమి రమణ లు తెలిపారు.

## వీధి లైట్స్ పునరుద్దరించాలి



**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 04 (ప్రజామంటలు)**
గత రెండు నెలల నుండి కోరుట్ల పట్టణంలోని ప్రతి వార్డ్ లో పది నుండి పదిహేను (మొత్తము దాదాపు 400 నుండి 450 వరకు) వీధి లైట్లు రాక పట్టణ ప్రజలు చీకటి కాగానే నానా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా లాభం లేదని సిబ్బంది సమాధానం మెటీరియల్ లేదని చెప్పడం శోచనీయంగా ఉంది. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో అధికారుల నిర్లక్షమా పాలకుల నిర్లక్షమా ఏదేమైనా అధికారులు పాలకులు వెంటనే స్పందించి వీధి లైట్లను పునరుద్దరించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కార్యదర్శి దండవేని వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చిటిమెల్లి రంజిత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు-మేదరమెట్ల గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నాలుగు ప్యాకేజీల బిడ్లు ఖరారు



అమరావతి: శ్రీసత్యసాయి జిల్లాలోని కోడూరు నుంచి ప్రకాశం జిల్లా మేదరమెట్ల వరకు నిర్మించనున్న ఆరు/నాలుగు వరుసల యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో నాలుగు ప్యాకేజీల టెండర్లను భారత జాతీయరహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఖరారు చేసింది. వీటిలో చెరో రెండింటిని దిలీప్ బిల్డ్‌కాన్, రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సంస్థలు దక్కించుకున్నాయి. ప్యాకేజీ-1 చిలమత్తూరు మండలం కోడూరు నుంచి గోరంట్ల మండలం వనవోలు వరకు 24.3 కి.మీ.కు అంచనా విలువ రూ.594.10 కోట్లుకాగా, అంతకంటే 0.9 శాతం అధికంగా కోట్‌చేసి దిలీప్ బిల్డ్‌కాన్ బిడ్ దక్కించుకుంది. ప్యాకేజీ-2 వనవోలు నుంచి నల్లమాడ మండలం వంకరకుంట వరకు 21.4 కి.మీ.కు అంచనా రూ.479.68 కోట్లుకాగా, 3.84 శాతం తక్కువకు కోట్‌చేసి రాజ్‌పత్ ఇన్‌ఫ్రా సొంతం చేసుకుంది. ప్యాకేజీ-3 వంకరకుంట నుంచి తలుపుల మండలం ఓదులపల్లి వరకు 26.3 కి.మీ.కు రూ.675.15 కోట్ల అంచనా విలువతో టెండరు పిలవగా, రాజ్‌పత్ ఇన్‌ఫ్రా 3.26 శాతం అదనంగా కోట్‌చేసి టెండరు దక్కించుకుంది. ప్యాకేజీ-4 ఓదులపల్లి నుంచి వైఎస్ఆర్ జిల్లా వేముల మండలం నల్లచెరువుపల్లి వరకు 24.3 కి.మీ.కు రూ.740 కోట్ల అంచనా విలువతో టెండరు పిలవగా, దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ 4.6 శాతం ఎక్కువకు కోట్‌చేసి బిడ్‌ను సొంతం చేసుకుంది.

# క్రీడా మైదానానికి ఎట్టకేలకు మోక్షం



మంచిర్యాల : జిల్లాలో ఎట్టకేలకు క్రీడా మైదానానికి అంకురార్పణ జరిగింది. ఇంతకాలం స్టేడియం లేక నిరు త్సాహానికి గురవుతున్న క్రీడాకారులకు మైదానం ఏర్పాటు ఉపశమనం కలిగించనుంది. జిల్లాలో ప్రధాన స్టేడియం నిర్మాణం చేపట్టాలని దశా బ్దాలుగా డిమాండ్ ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కార ణంగా అడుగులు ముందుకు పడలేదు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడలకు సంబంధించి 10వేల మంది క్రీడాకారులు ఉంటారని అంచనా. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కెడేట్లకు ఇక్కడ కొదువ లేదు. ఎన్‌సీసీకి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా మంచిర్యాల కేంద్రంగా ప్రత్యేక బెటాలియన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ముందుకు వచ్చాయంటే క్రీడలకు ఎంతటి ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, బెల్లంపల్లిలో స్టేడియాలు ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయి క్రీడల నిర్వహణకు అందుబాటులో లేవు. దీంతో జిల్లా కేంద్రంలో ప్రధాన స్టేడియం ఏర్పాటు చేయాలనే డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. మెయిన్ స్టేడియం నిర్మాణానికి కనీసం 10 ఎకరాలు అవసరం ఉండటంతో సరిపడా స్థలం లేక ఆ అంశం మరుగున పడింది. ఇదిలా ఉండగా మండలానికో స్టేడియం ఉండాలనే ప్రభుత్వ నిబంధనలతో జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం తెరపైకి వచ్చింది. తక్కువ స్థలం అవసరం కావడంతో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని ఎంపిక చేశారు. స్థానిక నివాసి గడ్డం దుర్గయ్య నుంచి 10-03-1969న పట్టణంలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్‌హాలు నిర్వాహకులు 6.02 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. ప్రభుత్వం ఆ స్థలంలో పాఠశాల భవనాన్ని నిర్మించగా మిగితా 4.5 ఎకరాల్లో క్రీడా మైదానం ఏర్పాటు చేశారు. ఆ మైదానంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనలు తెరపైకి రాగా క్రీడలశాఖ రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్టేడియం నిర్మాణానికి విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు అభ్యంతరం తెలపడంతో 15-11-1988న విచారణ జరిపిన అప్పటి ఉమ్మడి జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్కే సిన్హా పాఠశాలకు కేటాయించిన స్థలం ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. దీంతో స్టేడియం నిర్మాణానికి మంజూరైన నిధులు వెనక్కి మళ్లాయి. మినీ స్టేడియం నిర్మాణంలో తరుచుగా అభ్యంతరాలు వ్యక్తమవుతుం డటంతో శాశ్వత పరిష్కారం దిశగా అప్పటి యంత్రాంగం చర్యలు చేప ట్టింది. 2014లో అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంచి ర్యాల తహసీల్దార్ పాఠశాల స్థలాన్ని స్పోర్ట్స్ అథారిటీకి అప్పగిస్తూ ప్రొసీడింగ్ ఇచ్చారు. స్పోర్ట్ అథారిటీ చైర్మన్ హోదాలో అప్పటి కలెక్టర్ భారతీ హొళికేరి 2019లో మినీ స్టేడియం నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా రూ.2.65 కోట్లతో పనులు ప్రారంభించారు. మొత్తం 4.5 ఎకరాల మైదానంలో 1000 చదరపు గజాల స్థలంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. స్టేడియం నిర్మాణాన్ని ఆపాలంటూ రెండు సంవత్సరాల క్రితం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ కలవేన బాలాజీ హైకోర్టును ఆశ్రయించారు.

మైదానం పట్టణ నడిబొడ్డున ఉన్నందున అన్ని వర్గాల ప్రజలకు ఉ పయో గకరంగా ఉంటుందని, ప్రజలకు అనువుగా ఉన్న స్థలాన్ని స్టేడియం నిర్మాణానికి వినియోగిస్తే సమస్యలు ఉత్పన్నమవుతాయని, పైగా స్టేడియం నిర్మించే స్థలం ప్రభుత్వ భూమి కానందున పనులను నిలిపివేయాలని అభ్యర్థించారు. పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం స్టేడియం నిర్మాణ పనులు ఆపివేయాలని 2021 అక్టోబర్ 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో స్టేడియం నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

# వణికిస్తున్న చౌరస్తాలు.. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు



ఎల్లారెడ్డిపేట: ట్రాఫిక్ సమస్య నుంచి గట్టెక్కించేందుకు ప్రభుత్వం పల్లెల్లో రహదారుల విస్తరణ పనులను చేపడుతోంది. అందులో భాగంగానే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాల నుంచి రాచర్ల గొల్లపల్లిలోని పెట్రోలు బంకు వరకు దాదాపు 3 కిలోమీటర్ల దూరం వరకు కామారెడ్డి- కరీంనగర్ ప్రధాన రహదారిని నాలుగు వరుసల రోడ్డుగా విస్తరించారు. రోడ్డు మధ్యలో డివైడర్‌పై పచ్చని చెట్లు, విద్యుత్తు దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. అయితే ఎల్లారెడ్డిపేట నుంచి రాచర్ల గొల్లపల్లి వరకు ప్రధాన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన యూ టర్న్ చౌరస్తాలు ప్రయాణికులు, వాహనదారులను వణికిస్తున్నాయి. ఆ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మూడు రోజుల క్రితం పాఠశాల దారికి యూ టర్న్ తీసుకునేందుకు సిద్ధమవుతున్న ఓ ప్రైవేటు బస్సును ఆర్టీసీ అద్దె బస్సు వెనుక నుం చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు 20 మంది విద్యార్థులు, ఆర్టీసీ బస్సులో ఉన్న పది మంది ప్రయాణికులు గాయపడ్డారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు తదితర వాహనాలు ప్రమాదాల బారిన పడటం సర్వసాధారణమైంది. ఏ మాత్రం ఏమరుపాటుగా వెళ్లినా ఆసుపత్రిపాలు కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కామారెడ్డి- కరీంనగర్ ప్రధాన రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి రాచర్ల గొల్లపల్లి మధ్యలో నాలుగు వరుసల రహదారి చౌరస్తా ప్రాంతాల్లోనే ఈ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డివైడర్‌పై నాటిన మొక్కలు ఏపుగా పెరగగా, ఏవైపు నుంచి ఏమొస్తుందో కనిపించని పరిస్థితి ఉంది. చౌరస్తా ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహనాలను మళ్లిస్తున్న క్రమంలో వెనుక నుంచి వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. మరికొన్ని సందర్భాల్లో అటువైపుగా వస్తున్న వాహనాలను గమనించకుండా ఒక రోడ్డు నుంచి మరొక రోడ్డెక్కుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాలు ఆకస్మాత్తుగా రోడ్డు పైకి వస్తుండటంతో అదుపు చేయలేకపోతుండటంతో క్షణాల్లోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రహదారిపై వాహనాలను అతివేగంగా నడపడం ప్రమాదాలకు మరొక కారణం. పాదచారులు, వాహనాలు ఆకస్మికంగా రోడ్డుపైకి వస్తే అటువైపుగా వెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించడం కష్టంగా మారుతోందనే వాదన వినిపిస్తోంది. ఈ క్రమంలో ఒక వాహనాన్ని మరొకటి ఢీకొట్టడం, అదుపు తప్పి బోల్తా పడటం వంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గత సంవత్సరం ఏప్రిల్‌లో కామారెడ్డి నుంచి కరీంనగర్ వైపు ట్రాక్టర్ల లోడుతో వెళ్తున్న భారీ కంటెయినర్ ఎల్లారెడ్డిపేట, రాచర్ల గొల్లపల్లి నడుమ చౌరస్తా మధ్యలో బోల్తా పడింది. ఆకస్మికంగా యూటర్న్ తీసుకున్న ద్విచక్ర వాహనదారుడిని తప్పించబోగా కంటెయినర్ అదుపు తప్పింది. రాచర్ల గొల్లపల్లి శివారులో ద్విచక్ర వాహనం యూటర్న్ తీసుకోగా అటుగా వెళ్తున్న కారు ఢీకొట్టడంతో రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

# రోడ్లపైనే వ్యాపారం



మెట్‌పల్లి:చిరు వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ రోడ్లపైన, కూడళ్లలో వ్యాపారాలు నిర్వహించకుండా వీధి వ్యాపారులకు దుకాణాల సముదాయాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పట్టణ ప్రగతి నిధులతో దుకాణాల సముదాయాలను నిర్మించి వ్యాపారులకు కేటాయించినా వ్యాపారం సరిగా నడవదని ఆసక్తి చూపడంలేదు. జగిత్యాల పురపాలక సంఘంలో షెడ్లు నిర్మించినా వ్యాపారుల గుర్తింపునకు సర్వే కొనసాగుతుండగా కోరుట్ల, మెట్పల్లి పురపాలికల్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన దుకాణాల సముదాయలు వ్యాపారులు ఆసక్తి చూపకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. రోడ్లపైనే వ్యాపారం కొనసాగిస్తుండడం తో పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పురపాలికల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం దుకాణాల సముదయాలను నిర్మించడంతోపాటు వ్యాపారాలకు జోన్ల పద్ధతిని అమల్లోకి తీసుకొచ్చింది. మెప్మా ఆధ్వర్యంలో పురపాలికల్లో సీసీలు, ఆర్పీలు సర్వే నిర్వహించి వీధి వ్యాపారులను గుర్తించి మూడు రకాల జోన్లు ఏర్పాటు చేశారు. పురపాలికల్లో జోన్ల విధానం ఎక్కడా అమలు కావడంలేదు. జోన్ల ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. ఎలాంటి ట్రాఫిక్ అతరాయం కలగని ప్రదేశాలు, జనం రద్దీలేని ప్రాంతాలను గ్రీన్ జోన్లుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను కొనసాగించడానికి అనుమతి ఇస్తారు. ఓ మోస్తరు నుంచి మధ్యస్తంగా జనం రద్దీ ఉంటూ వాహనాల రాకపోకలు సాగించే ప్రధాన అంతర్గత రహదారులు, కూడళ్లను ఆరెంజ్ జోన్‌గా గుర్తించి ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, మళ్లీ సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు రెండు పర్యాయాలు వ్యాపారం నిర్వహించుకోవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సినిమా హాళ్లు ప్రధాన కూడళ్లు ఉండే ప్రాతాలను రెడ్ జోన్లుగా పరిగణిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎలాంటి వీధి వ్యాపారాలు నిర్వహించడానికి అనమతి ఇవ్వరు. పట్టణంలోని ప్రభుత్వ గోదాములకు వెళ్లే దారి పక్కన పట్టణ ప్రగతిలో రూ.5 లక్షలు వెచ్చించి వీధి వ్యాపారుల కోసం దుకాణాల సముదాయాన్ని నిర్మించి 25 షెడ్లు ఏర్పాటు చేశారు. అద్దె నిర్ణయించి చిరు వ్యాపారులకు కేటాయించారు. అక్కడ కొనే వారుండరని దుకాణం ఏర్పాటు చేసుకుంటే నష్టాలు వస్తాయని ఆసక్తి చూపడంలేదని ఓ వ్యాపారి తెలిపారు. ఇది కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్డులో రూ.15 లక్షలతో వీధి వ్యాపారులకు నిర్మించిన దుకాణ సముదాయం. 12 షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారులకు కేటాయించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ప్రస్తుతం ఓ షెడ్డులో ఓ వ్యాపారి పండ్ల దుకాణం నిర్వహిస్తున్నారు. మిగతా షెడ్లన్నీ నిరుపయోగంగా ఉన్నాయి.

# ‘ఉపాధి’కి కోత... సేంద్రియానికి ఊతం



మెదక్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆయా రంగాలపై ప్రతికూల, అనుకూల ప్రభావాలు చూపనున్నాయి. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసినప్పటికి... గ్యాస్ ధర విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిరుద్యోగ యువతకు ఎలాంటి వరాలు ప్రకటించలేదు. పనులు లేక సొంత ఊరిలో ఉపాధి పనులకు వెళ్లే కూలీలపై ప్రభావం పడనుంది. వలసలను నివారించేందుకు తీసుకవచ్చిన ఉపాధి పథకానికి కేంద్రం ఈ బడ్జెట్‌లో నిధులను తగ్గించింది. గతేడాది రూ.93 వేల కోట్లకు పైగా కేటాయించగా, ఈ దఫా రూ.20 వేల కోట్లు తగ్గిస్తూ, రూ.73 వేల కోట్లకు పరిమితం చేశారు. రాష్ట్ర స్థాయిలో మెతుకుసీమ ఉపాధి పనుల్లో టాప్ -5లో నిలుస్తోంది. చిన్న, సన్నకారు రైతుల సంక్షేమానికి సహకార వ్యవస్థ ఆధారిత ఆర్థిక నమూనాను అవలంభిస్తున్నట్లు బడ్జెట్‌లో వెల్లడించారు. దీని కోసం దేశ వ్యాప్తంగా ప్రాథమిక సహకార పరపతి సంఘా (పీఏసీఎస్-ప్యాక్స్)లను కంప్యూటీకరణ చేయాలని నిర్ణయించారు. దీనికి రూ.2,516 కోట్లు కేటాయించగా, జిల్లాలోని పలు ప్యాక్స్‌లకు లబ్ధి చేకూరనుంది. మరోవైపు మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు నిధులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సాగుకు అనుబంధంగా ఉన్న చేపలు, పశువులు, జీవాల పెంపకానికి సహకారం అందించేందుకు కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని వల్ల సంఘాల సభ్యులతో 37 సొసైటీలున్నాయి. పంటల సాగులో ఎరువుల వినియోగం విపరీతంగా పెరిగింది. దీంతో ఖర్చులు, కాలుష్యం పెరిగి, చీడపీడలు సోకుతున్నాయి. వాటి నివారణకు పురుగుమందులపై విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ఈ క్రమంలో సేంద్రియ సేద్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం కోటి మంది రైతులను ప్రోత్సహించనుంది. వీరికి సూక్ష్మ ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయడానికి బయో ఇన్‌పుట్ రిసోర్సు సెంటర్లను ఏర్పాటు చేస్తారు. రసాయన ఎరువుల సమతుల వినియోగాన్ని పెంచేందుకు పీఎం ప్రణామ్ కింద రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రోత్సాహం ఇవ్వనున్నారు. ఇప్పటికీ జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు సేంద్రియ సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల్లో సాగు జరిగేలా దృష్టి సారించారు.

# రైతులు డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి



జగిత్యాల : డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత తదితరులతో కలిసి జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి ,చెందిన రైతులు నక్కల రవీందర్‌రెడ్డి, ఎల్లాల లక్ష్మారెడ్డి లు ఐదెకరాల తోటలో ఆయిల్‌ఫాం సాగు చేయగా, ప్లాంటేషన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో తొలిసారిగా ఎమ్మెల్యే స్వగ్రామం అంతర్గాంలో ప్లాంటేషన్ కార్యక్రమం ఆనందంగా ఉందన్నారు. దేశంలో నూనె గింజల దిగుమతి 80వేల కోట్లకు పెరిగిందని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యమే కొరతకు కారణం అన్నారు. రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని అన్నారు. దేశంలో రూపాయి విలువ పతనం కేంద్ర పాలనకు నిదర్శనం అని, తెలంగాణపై కేంద్రం వివక్ష చూపడాన్ని ప్రజానీకం గమనించాలని కోరారు. జడ్పీ ఛైర్‌పర్సన్ వసంత మాట్లాడుతూ ఆయిల్ పాం సాగుతో రైతులు ఆర్థికంగా వృద్ధి చెందుతారన్నారు. కలెక్టర్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ రైతులు మేలురకమైన వంగడాలతో, అధునాతన పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రభుత్వ ప్రోత్సాహంతో లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ఏఎంసీ ఛైర్మెన్ నక్కల రాధ రవీంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, సర్పంచ్ నారాయణ, డీఏవో సురేష్, ఉప సర్పంచ్ శేఖర్, ఎంపీడీవో రాజేశ్వరీతో పాటు ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యేల డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఫోర్ట్, న్యూ, ధరూర్ క్యాంప్, బీట్‌బజార్, ఖాజీపుర హై స్కూల్‌లలో మన బస్తీ-మన పాఠశాల కార్యక్రమంలో భాగంగా రూ.2.93లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇంఛార్జి బల్దియా ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్‌బీ ఎంఈవో గాయత్రి, తో పాటు ఆయా వార్డు ల కౌన్సిలర్‌లు, కుల సంఘాల బాధ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పండితులకు పదోన్నతి ఎప్పుడు?



జగిత్యాల : ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ పదోన్నతుల్లో భాషా పండితులకు, పీఈటీలకు చోటు దక్కడం లేదు. దీంతో భాషా పండితులు, పీఈటీలు ఆందోళనలో ఉన్నారు. పదోన్నతి షెడ్యూల్‌లో తమను చేర్చాలని డిమాండ్ చేస్తూ పండితులు, పీఈటీలు నిరసన చేపట్టారు. ఉద్యోగం పొందినప్పటి నుంచి పదోన్నతి లేకుండా హైస్కూల్స్‌లో విధులు నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. జిల్లాలో గ్రేడ్ - 2 ఉద్యోగం సాధించిన 408 మంది భాషా పండితులు, 72 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరంతా దాదాపుగా 17 సంవత్సరాలుగా ఎలాంటి పదోన్నతి లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఉ పాధ్యాయులు పదోన్నతి పొందకుండానే పదవీ విరమణ చెందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు ఇచ్చిన హామీ నెరవేరడం లేదంటూ భాషా పండితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో కేవలం స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే పనిచేయాలి. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో భాషా పండితులకు, పీఈటీలకు ఉన్నత పాఠశాలల్లో పోస్టింగ్ ఇచ్చారు. దీంతో స్కూల్ అసిస్టెంట్లతో సమానంగా భాషా పండితులు బోధన చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్లకు అందుతున్న వేతనం, ఇతర అలవెన్సులు, పదోన్నతులు మాత్రం భాషా పండితులకు, పీఈటీలకు దక్కడం లేదు. భాషా పండితుల రాష్ట్ర కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు రెండు రోజులుగా అన్ని ఉన్నత పాఠశాలల్లో 8,9,10వ తరగతులకు బోధన నిలిపివేసి భాషా పండితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు డీఈఓ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలువురు భాషా పండితులు, పీఈటీలు వినతిపత్రాలు అందజేశారు. జాబ్ చార్టర్ ప్రకారం 6,7,8వ తరగతులకు మాత్రమే బోధనకు పరిమితమవుతామని అంటు న్నారు. 9వ, 10వ తరగతులకు బోధన సహాయ నిరాకరణ చేస్తున్నారు. రాష్ట్రంలో 2017 సంవత్సరంలో జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం కేసీఆర్ భాషా పండితులకు, పీఈటీల పోస్టులను ఉన్నతీకరిస్తామని హామీనిచ్చారు. తదుపరి దీనికి సంబంధించిన జీవో సైతం వెలువడింది. అయితే కేవలం భాషా పండితులకు, పీఈటీలకు మాత్రమే స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు అందాయి. సీఎం కేసీఆర్ హామీ మేరకు రాష్ట్రంలో 2021 ఫిబ్రవరి మాసంలో 8,574 మంది తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, 1,852 మంది పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ జీవోలను జారీ చేశారు. దీంతో భాషా పండితులు, పీఈటీలు పలు ప్రాంతాల్లో జీవోలను స్వాగతిస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం సైతం చేశారు. జీవోను సవాలు చేస్తూ తాము సైతం పదోన్న తులకు అర్హులమేనని ఎస్జీటీలు న్యాయస్థానాన్ని ఆశ్రయంచారు. దీంతో సంబంధిత జీవో అమలుకు నోచుకోలేదు. స్కూల్ అసిస్టెంట్లతో కూడిన సమాన వేతనం అందజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 వేల మంది ఎస్జీటీలకు పోస్టింగ్‌లు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినప్పటికీ న్యాయ చిక్కులు వీడలేదు. 2005లో ఉ మ్మడి సర్వీసు రూల్స్ న్యాయ స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, అదే మాదిరిగా ఇప్పుడు కూడా భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించా లని కోరుతూ విధులు బహిష్కరిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మడికి దూరమైన.. ఆరుతడి



సూర్యాపేట :జిల్లాలో గతంలో వేరుసెనగ సాగుకు రైతులు ఆసక్తి చూపేవారు. యాసంగిలో అధికంగా పండించేవారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా గోదావరి జలాలు రావడం, చెరువుల్లో, బోరుబావుల్లో నీరు సమృద్ధిగా ఉండటంతో అన్నదాతలు వరి తప్ప మిగతా పంటల సేద్యానికి వెనకడుగేస్తున్నారు. ఆరుతడి పంటలపై దృష్టి సారించక పోవడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వాటి ధరలకు మంచి డిమాండ్ ఉంది. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగకు రికార్డు స్థాయిలో క్వింటాకు ధర రూ.7300 పలికింది. గతంతో పోలిస్తే సూర్యాపేట జిల్లాలో వేరుసెనగా, కంది, మొక్కజొన్న, పెసర తదితర పంటల సేద్యం చాలా వరకు తగ్గింది. పంటల సాగు పరిస్థితి.. జిల్లాలో యాసంగిలో వరి 4,54,399 ఎకరాల్లో, మిగతా పంటలన్నీ కలిపి 1551.23 ఎకరాల్లో సాగవుతున్నాయి. గతంతో పోల్చితే వరి సేద్యం తక్కువగా ఉండేది. ప్రస్తుతం నీటి లభ్యత కారణంగా మిగతా పంటల విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. దీంతో మార్కెట్‌లో వీటిని కొనాలంటే అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. 2021-22 యాసంగిలో వేరుసెనగ 1500 ఎకరాల్లో పండించగా.. ప్రస్తుతం 869 ఎకరాలకు మించలేదు. మొక్కజొన్న మాత్రం అందుకు భిన్నంగా గత యాసంగి పోల్చితే పెరిగింది. శెనగలు, మినపగుండ్లు, బొబ్బర్లు, నువ్వుల పంటలు 50 ఎకరాల్లోపే సాగవుతున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా, సులువుగా చేతికొచ్చే పంటను ఎంచుకుని రైతులు పండిస్తున్నారు. ఫలితంగా ఆరుతడి పంటల సేద్యం తగ్గుముఖం పడుతోంది. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉంది. అందుకే ఆయా పంటలు సాగుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గత యాసంగిలో మండల వ్యవసాయ అధికారులు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించాం.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సర్పవరం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల లక్ష్యసాధన కోసం అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీరమణి ఆదేశించారు. రమణయ్యపేట మండల కార్యాలయంలో డీఎల్డీవో పి.నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణంపై ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీవోఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ జిల్లాలోనే కాకినాడ అర్బన్ తర్వాత కాకినాడ రూరల్ మండలంలో అత్యధిక ఇళ్లు ఇచ్చామన్నారు. ఈ మూడు విభాగాలు, అధికారుల పర్యవేక్షణలో లక్ష్యసాధన కోసం సమిష్టిగా పాటుపడాలన్నారు. అధికారుల మధ్య సమన్వయలేమి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా ఇంటికో రూ.35 వేలు లోన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు లింకేజీ చేసి ఏదోలా లోన్ ఇచ్చి మం జూరైన ఇళ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరులోపు పూర్తి చేసేలా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# ఆమెనిలా చూస్తే తట్టుకోలేరు భయ్యా...!



జబర్దస్త్.. ఈ షో గురించి పెద్దగా పరిచయం చేయనవసరం లేదు. అంతలా ఇది దాదాపు పదేళ్లుగా బుల్లితెరపై హవాను చూపిస్తూ దూసుకుపోతోంది. అదే సమయంలో ఎంతో మంది ఆర్టిస్టులను పాపులర్ చేసింది. అందులో క్యూట్ లేడీ వర్ష ఒకరు. వాస్తవానికి చాలా కాలం క్రితమే టెలివిజన్ రంగంలోకి ఎంటరైన ఈ భామ.. ఆశించిన రీతిలో గుర్తింపును తెచ్చుకోలేదు. కానీ, ఈ షో వల్ల సెన్సేషన్‌గా మారి యమ ఆఫర్లను అందుకుంటోంది. దీంతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇక, తాజాగా వర్ష సోషల్ మీడియాలో కొన్ని హాట్ ఫొటోలను షేర్ చేసింది. వాటిపై మీరే లుక్కేయండి మరి! సీరియల్ నటిగా పాపులర్:మోడల్‌గా అప్పుడప్పుడే ఎదుగుతోన్న సమయంలోనే వర్ష టెలివిజన్‌లోని ప్రముఖుల దృష్టిలో పడిపోయింది.

ఈ క్రమంలోనే 'అభిషేకం' అనే సీరియల్‌లో నటించే అవకాశాన్ని అందుకుంది. ఇందులో మంచి నటనతో మెప్పించడంతో వర్షకు పేరొచ్చింది. ఆ తర్వాత 'తూర్పు పడమర', 'ప్రేమ ఎంత మధురం' వంటి సీరియళ్లు చేసి ఈ బ్యూటీ ఫుల్ పాపులర్ అయిపోయింది. జబర్దస్త్ వల్ల మరింత క్రేజ్:చాలా ఏళ్ల పాటు తెలుగు బుల్లితెరపై ఎన్నో సీరియళ్లలో నటించిన వర్ష.. ఓ సందర్భంలో జబర్దస్త్‌లోకి వచ్చి గెస్టుగా స్కిట్లు చేసింది.

అందులో ఆమెకు మంచి గుర్తింపు రావడంతో తర్వాత వరుస అవకాశాలు వచ్చాయి. అంతే.. అప్పటి నుంచి ఈ బ్యూటీ వెనక్కి తిరిగి చూడకుండా వెళ్తోంది. దీంతో క్రేజ్‌ను రెట్టింపు చేసుకోవడంతో పాటు మరిన్ని ఆఫర్లను అందుకుంటూ దూసుకుపోతోంది. వరుస ఆఫర్లతో ఫుల్ బిజీ:అందం, అభినయంతో జబర్దస్త్ షోలో ఆకట్టుకున్న వర్ష.. అందులో పర్మినెంట్ ఆర్టిస్టుగా మారిపోయింది. అలాగే, వరుసగా కొన్ని సీరియళ్లు కూడా చేస్తూనే వచ్చింది. అంతేకాదు, జబర్దస్త్, స్పెషల్ ఈవెంట్లతో పాటు 'శ్రీదేవీ డ్రామా కంపెనీ' షోలోనూ భాగమై ప్రేక్షకుల యమ అలరిస్తోంది.

అలాగే, సినిమా నటిగా మారేందుకు ప్రయత్నిస్తోంది. ఇలా చేతి నిండా ఆఫర్లతో ఫుల్ బిజీగా మారింది. జబర్దస్త్ వర్ష పేరు మారుమ్రోగిపోవడానికి అందం, అభినయంతో పాటు యంగ్ కమెడియన్ ఇమాన్యూయేల్‌తో ప్రేమాయణం సాగిస్తున్నట్లు కనిపించడం కూడా ఓ కారణం అనే చెప్పాలి. ఇలా ఎన్నో ఏళ్లుగా ఈ అమ్మడు తనదైన వ్యవహార శైలితో తరచూ హైలైట్ అవుతోంది. అదే సమయంలో వర్ష తన ప్రేమ, పెళ్లి వార్తలతో ఊరిస్తూ తరచూ వార్తల్లో హెడ్‌లైన్ అవుతూ వెళ్తోంది.

# మాయ చేస్తున్న కృతి శెట్టి



డెబ్యూ చిత్రంతోనే కృతి శెట్టి కుర్రాళ్లకి క్రష్ గా మారింది. వైష్ణవ్ తేజ్ తో కలసి కృతి శెట్టి ఉప్పెన చిత్రంతో ఇండస్ట్రీకి పరిచయం అందింది. ఉప్పెన మూవీ బాక్సాఫీస్ వద్ద తిరుగులేని విజయం దక్కించుకున్న సంగతి తెలిసిందే.డెబ్యూ చిత్రంతోనే కృతి శెట్టి కుర్రాళ్లకి క్రష్ గా మారింది. వైష్ణవ్ తేజ్ తో కలసి కృతి శెట్టి ఉప్పెన చిత్రంతో ఇండస్ట్రీకి పరిచయం అందింది. ఉప్పెన మూవీ బాక్సాఫీస్ వద్ద తిరుగులేని విజయం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అంతా ఊహించనట్లుగానే కృతి శెట్టి టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఈ చిత్రం తర్వాత కృతి శెట్టికి అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. వరుసగా కృతిశెట్టి శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం చిత్రాల్లో నటించింది. కానీకృతి శెట్టిని దురదృష్టం వెంటాడుతోంది. గ్లామర్ పరంగా ఇప్పటికీ కృతి శెట్టి యువతకి ఫేవరిట్ బ్యూటీనే అని చెప్పాలి. తాజాగా కృతి శెట్టి చీరకట్టులో షేర్ చేసిన ఫొటోస్ చూస్తే యువత హార్ట్ ఒక్కసారిగా స్కిప్ అవుతుంది. విరబూసిన గులాబీ పువ్వుల మత్తెక్కించే అందాలతో కృతిశెట్టి రెచ్చిపోయింది.

# సినీ చరిత్రలో ఓ మైలురాయి: దర్శకుడు వైఆర్ చౌదరి








భారత దేశ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంది ఈ సినిమా అంటున్న దర్శకుడు వై ఆర్ చౌదరి.తొలి చిత్రంతోనే బాక్స్ ఆఫీస్ బద్దలు అవుతుంది అంటున్న దర్శకుడు.దర్శకుడు వైఆర్ చౌదరి తీసే సినిమా గురుంచి ఎలా ఉండబోతుంది అని మా అక్షిత ప్రతినిధి డైరెక్టర్ వైఆర్ చౌదరిని వివరణ కోరగా నేను తీసే ఈ చిత్రం సినిమా చూస్తున్న ప్రేక్షకుల అందరికి ఎం తీసాడురా సినిమా అంటూ ముక్కు మీద వేలు వేసుకునేలా అందరిని ఆచర్యపరిచేలా ఉంటుంది అంటున్నారు డైరెక్టర్ వైఆర్ చౌదరి. సినిమా చూసే ప్రతి ఒకరు మనం ఏంటి, మన జీవితం ఏంటి, అసలు మనం ఎక్కడ వున్నాము, ఎం చేస్తున్నాం, అంటూ ఎవరికీ వారే ప్రశ్నించుకునే విధంగా ఉంటుంది అంటున్నారు దర్శకుడు వై ఆర్ చౌదరి. నిజ జీవితంలో జరిగిన అంశాలను తూచ తప్పకుండా అందరికి కనువిప్పు అయ్యేలా ఉంటుంది ఈ సినిమా అంటున్నారు డైరెక్టర్ వై ఆర్ చౌదరి. కథలో భాగంగా స్క్రిప్ట్ ప్రకారం మాకు అనుకున్న విధంగా ఆర్టిస్ట్ లను సెలెక్ట్ చేసుకోవడం జరిగిందని చెప్పారు. మన తెలుగు ఆర్టిస్ట్స్ లతో పాటు ముంబై, బెంగుళూరు, చెన్నై, నుండి కొంత మందిని ఆర్టిస్ట్స్ లను సెలెక్ట్ చేసుకోవడం జరిగిందని మాకు అందరు చాల బాగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆర్టిస్ట్ లకు, టెక్నిషన్స్ కు అలాగే మా మొదటి సినిమాకు చాలా బాగా సహకరిస్తూ మాకు అండగా వుంటూ సపోర్ట్ చేస్తున్న మీడియా మిత్రులందరికీ నా కృతజ్ఞతలు అని డైరెక్టర్ వై ఆర్ చౌదరి తెలిపారు. ఈ చిత్రం లో హీరో సిద్దార్థ్, హీరోయిన్ తేజస్విని, నటిస్తున్నారని ఇందులో చాలా మంది సీనియర్ ఆర్టిస్టులు కూడా నటిస్తున్నారని మరియు ఈ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్ గా పద్మ ప్రియా గారు చాలా బాగా సపోర్ట్ చేస్తూ చాలా కష్టపడుతున్నారని దర్శకుడు వై ఆర్ చౌదరి తెలిపారు. దర్శకుడు వై ఆర్ చౌదరి తెలిపారు. ఈ చిత్రాన్ని 2024 లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఇది మా తొలి చిత్రం కాబట్టి న్యూమారాలోజి ప్రకారం చాలా జాగ్రత్తగా ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నామని త్వరలో ఈ చిత్రానికి టైటిల్ & ట్రైలర్ రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని దర్శకుడు వైఆర్ చౌదరి తెలిపారు.

**ఈ చిత్రానికి సాంకేతిక నిపుణులు:**


బ్యానర్: సూపర్ గుడ్ ఫిలిం ఆర్ట్ క్రియేషన్స్
ఈ చిత్రానికి కో-డైరెక్టర్: మీసాల రామకృష్ణ
ఈ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ (ప్రియా)
ఫైట్ మాస్టర్: ఆర్ కె
కెమెరా మాన్: నందు ప్రసాద్ అసిస్టెంట్
పాటలు: వెంకట్ అడ్డాల
కథ స్క్రీన్ ప్లే మాటలు దర్శకత్వం : వై ఆర్ చౌదరి.

# అందాల ప్రదర్శనతో నేహా శెట్టి..!

తెలుగు సినిమాఇండస్ట్రీ లో నటిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో నేహా శెట్టి ఒకరు.ఈ ముద్దు గుమ్మ తన కెరియర్ ప్రారంభంలో చాలా సినిమాల్లోనే నటించినప్పటికీ ఆ సినిమాలు నేహా కు పెద్దగా గుర్తింపును తెచ్చి పెట్టలేదు. పోయిన సంవత్సరం ఈ నటి డిజే టిల్లు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది.ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర మంచి విజయం సాధించడం అలాగే ఈ సినిమాలో ఈ ముద్దు గుమ్మ కూడా తన నటనతో ...

అందాల ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ మూవీ ద్వారా నేహా కు తెలుగు సినిమాఇండస్ట్రీ లో సూపర్ క్రేజ్ లభించింది. ఆ తర్వాత ఈ ముద్దు గుమ్మకు టాలీవుడ్ఇండస్ట్రీ లో మంచి క్రేజ్ ఉన్న సినిమాలలో అవకాశాలు కూడా దక్కుతున్నాయి. దానితో ప్రస్తుతం ఈ నటి ఫుల్ బిజీగా కెరీర్‌ను ముందుకు సాగిస్తోంది.

ఇది ఇలా ఉంటే సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా కెరియర్ ను ముందుకు సాగిస్తున్న నేహా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్ గా ఉంటూ వస్తుంది. అలాగే తనకు సంబంధించిన ఫోటోలను కూడా ఎప్పటికప్పుడు తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేస్తూ వస్తుంది. అందులో భాగంగా ఈ మధ్య కాలంలో ఈ నటి తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసిన ఫోటోలు చాలా వరకు వైరల్ కూడా అయ్యాయి.



# పూల్ లో బికినీ అందాలతో సెగలు


అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా తెరంగేట్రం చేసింది జాన్వీ కపూర్. మరాఠీ సంచలన చిత్రం సైరట్ రీమేక్ ఆధారంగా రూపొందిన ధడక్‌తో నటిగా తన కెరీర్ ని ప్రారంభించింది. అయితే శ్రీదేవి క్రేజ్ కు తగ్గట్టుగా జాన్వీ పాపులారిటీని మాత్రం సొంతం చేసుకోలేకపోయింది.

స్టార్ కిడ్ గా తెరంగేట్రం చేసినా తనకంటూ ప్రత్యేకతని చాటుకునే ప్రయత్నంలో కొంత వెనకబడిందనే చెప్పాలి. నటిగా మంచి మార్కులు దక్కించుకున్న జాన్వీ .. తన మదర్ శ్రీదేవి స్థాయిలో మాత్రం మేకర్స్ని ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేయలేకపోతోంది.

ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా గ్రహించిందేమో వరుస ఫొటో షూట్ లు బికినీ ట్రీట్ తో సోషల్ మీడియాని హీటెక్కించేయడం మొదలుపెట్టింది. గత కొన్ని రోజులుగా తనలోని స్పైసీ యాంగిల్ ని చూపిస్తూ యువతరానికి కునుకు లేకుండా చేస్తోంది.

తాజాగా బికినీ ధరించి పూల్ సైడ్ కూర్చుని అందాల విందు చేస్తూ తడిసిన అందాలతో కవ్విస్తోంది. తాజాగా బ్లాక్ బికినీ ధరించి తడిసిన అందాలతో కనువిందు చేస్తున్న తన ఫొటోలని సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటొలు నెట్టింట వైరల్ అవుతూ ఇన్ స్టాని హీటెక్కిస్తున్నాయి. ఈ ఫొటోలకు యుడైమోనియా అంటూ క్యాప్షన్ ఇచ్చింది జాన్వీ కపూర్. ఈ ఫొటోలు చూసిన వారంతా ఆలస్యంగానైనా జాన్వీ మేలుకుందని అసలు విషయం తెలుసుకుని ఎట్రాక్ట్ చేయడం ప్రారంభించిందని నెటిజన్ లు సినీ వర్గాలు కామెంట్ లు చేస్తున్నారు.

24 ఏళ్ల జాన్వీ కపూర్ ఎల్లో కలర్ బికినీ ఫొటోలని ఇటీవల అభిమానులతో పంచుకుంది. తాజాగా బ్లాక్ కలర్ బికినీ లో దర్శనమిచ్చి మరింతగా హాట్ హాట్ అందాలతో కనువిందు చేస్తోంది. అల్ట్రా గ్లామర్ డాల్ గా మారిపోయిన జాన్వీ కపూర్ రూహి చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. రాజ్ కుమార్ రావు వరుణ్ శర్మ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా బికినీ ధరించి పూల్ సైడ్ కూర్చుని అందాల విందు చేస్తూ తడిసిన అందాలతో కవ్విస్తోంది. తాజాగా బ్లాక్ బికినీ ధరించి తడిసిన అందాలతో కనువిందు చేస్తున్న తన ఫొటోలని సోషల్ మీడియా ఇన్ స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటొలు నెట్టింట వైరల్ అవుతూ ఇన్ స్టాని హీటెక్కిస్తున్నాయి.



Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com